జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :05 సంచిక :15 పేజీలు 8 వెల : 5

శనివారం 26 సెప్టెంబర్ 2026



విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్

UM TV

Contact : 94401 40418, 63038 17489







# వెల్‌కమ్...కామ్రేడ్

● జిన్‌పింగ్‌కు రెడ్‌కార్పెట్ స్వాగతం ● స్వయంగా ఆహ్వానించిన ట్రంప్



**వాషింగ్టన్ సెప్టెంబర్ 24**: వాణిజ్యం, సాంకేతికత, తైవాన్, ఇరాన్ వంటి అంశాలపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికాలో చైనా అధినేత జిన్‌పింగ్ పర్యటన ప్రారంభమైంది. అగ్ర రాజ్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు పరీక్ష పెట్టే మూడు రోజుల పర్యటన కోసం వాషింగ్టన్ చేరుకున్న జిన్‌పింగ్‌కు మిగతా2లో...

# ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి

● వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలను పెంచాలి..

అవసరమైన చోట మొబైల్ లిఫ్ట్‌లతో నీటిని తరలించాలని సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, సెప్టెంబర్ 24**: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో వస్తున్న వరద ప్రవాహాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, ఇతర నీటి వనరులను వీలైనంత మేర నింపాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో మోటార్లు, మొబైల్ లిఫ్ట్‌లను వినియోగించి నీటిని తరలించాలని స్పష్టం చేశారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలో వర్షాల పరిస్థితి, నదులువాగుల్లో ప్రవాహాలు, రిజర్వాయర్లకు చేరుతున్న నీరు, భూగర్భజలాల పరిస్థితిపై సీఎం సమీక్షించారు. గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూగర్భజలాలు కొంతమేర పెరిగాయని అధికారులు వివరించారు. కృష్ణా, గోదావరి డెల్టాల్లోని రిజర్వాయర్లతో పాటు పరిధిలోని ఇతర నీటి వనరులను కూడా నింపాలని సీఎం సూచించారు. గోదావరి నుంచి వస్తున్న ప్రవాహాలతో ఏలేరు రిజర్వాయర్‌ను 24 టీఎంసీల మేర నింపాలని, పోలవరం ఎడమ కాలువ ద్వారా మిగతా2లో...

# లోతట్టు ప్రాంతాలపై నిఘా

- వర్షాలు తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలి: పవన్ కల్యాణ్



**కాకినాడ, సెప్టెంబర్ 24**: భారీ వర్షాల నేపథ్యంలో కాకినాడ జిల్లాలో పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మిగతా2లో...




# జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

- ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ

**హైదరాబాద్ సెప్టెంబర్ 24**: దేశ వ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ప్రక్రియపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే సర్ సర్వే పై కేంద్ర ఎన్నికల కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తాయని జాతీయ మీడియాల్లో కథనాలు వచ్చాయి. దీంతో ప్రధాన ఎన్నికల మిగతా2లో...

# పేదరిక నిర్మూలనకు డబ్బు మాత్రమే సరిపోదు

పరిశ్రమలు ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతోనే మార్పు: నారా లోకేశ్



**అమరావతి, సెప్టెంబర్ 24**: పేదరిక నిర్మూలనకు కేవలం డబ్బు ఇవ్వడం మాత్రమే సరిపోదని, పరిశ్రమలు--ప్రభుత్వం--ప్రజల భాగస్వామ్యంతో స్థిరమైన మార్పు తీసుకురావచ్చని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పీ4 పథకం విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. కుప్పంలో పీ4 పథకం ద్వారా సాధించిన విజయాన్ని మంత్రి వివరించారు. గతంలో ఇటుకల మిగతా2లో...

# రాజకీయంగా ఎదుర్కోలేకే వైసీపీ నిరసనలు

ఆధారాలతో అసెంబ్లీకి వచ్చి



**అమరావతి, సెప్టెంబర్ 24**: రాజకీయంగా కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కోలేకే వైసీపీ అరాచక శక్తులతో నిరసనలు నిర్వహిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించేలా వ్యవహరించడం సరికాద న్నారు. రాజకీయ అంశాలను రాజకీయంగానే ఎదుర్కో వాలని, ఆరోపణలకు ఆధారాలతో అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సూచించారు. మిగతా2లో...

# అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు

మద్యం రవాణా కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం



**అమరావతి, సెప్టెంబర్ 24**: ఏపీ మద్యం రవాణా కుంభకోణం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని మిగతా2లో...

# 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

- కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే



2లో



# నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

● దానంపై సుప్రీం తీర్పు.. రేవంత్‌కు చెంపపెట్టు : హరీశ్‌రావు ● పరువు నష్టం కేసులో ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరు

**హైదరాబాద్ సెప్టెంబర్ 24**: పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వాళ్లు బురదలో ఉండి.. ఆ బురదను తమకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో ఎవరినీ వదిలిపెట్ట బోమని హెచ్చరించారు. తాను క్షుద్రపూజలు చేయిస్తున్నానని ఆరోపించిన కాంగ్రెస్ నేతలపై పరువునష్టం దావా వేసిన హరీశ్‌రావు.. ఈ కేసు విచారణకు గురువారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు మిగతా2లో...

# ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి

(మొదటి పేజీ తరువాయి)

అనకాపల్లి వరకు నీటి వనరుల్లోకి నీటిని తరలించాలని ఆదేశించారు.**గోదావరి, కృష్ణా, నాగావళి, వంశధార బేసిన్లపై ప్రత్యేక నిఘా** గోదావరి బేసిన్‌లోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, ఎర్రకాల్వ, పంపా, మేఘాద్రిగడ్డ తదితర ప్రాంతాల్లో వరద ప్రవాహాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఏలేరుకు 21,20026,500 క్యూసెక్కులు, తాండవకు 6,0007,500 క్యూసెక్కులు, మేఘాద్రిగడ్డకు 2,4003,000 క్యూసెక్కులు, పంపాకు 3,1003,875 క్యూసెక్కుల వరకు ఇన్‌ఫ్లో వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.నాగావళివంశధార బేసిన్లలోనూ ప్రవాహాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజీ వద్ద సెప్టెంబరు 25 ఉదయానికి వార్నింగ్ లెవల్1 చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రాచలం, ధవళేశ్వరం, శబరి నది పరివాహక ప్రాంతాల్లోనూ రాబోయే రోజుల్లో నీటిమట్టాలు పెరిగే అవకాశం ఉందని సీఎంకు వివరించారు.**ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంచాలి** ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను మార్చలేకపోయినా వాటి ప్రభావాన్ని తగ్గించేందుకు భూసారాన్ని పెంచడం, సాయిల్ టెస్టింగ్ ఆధారంగా ప్రత్యామ్నాయ పంటలను సూచించడం, బయోచార్, ప్రకృతి వ్యవసాయం వంటి విధానాలను ప్రోత్సహించాలని సీఎం సూచించారు. వీటిని రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని ఆదేశించారు.వ్యవసాయం, సాగునీటి లభ్యత, రిజర్వాయర్ల పరిస్థితి తదితర వివరాలను ఒకే డేటా వ్యవస్థలో అనుసంధానించి విశ్లేషించాలని సూచించారు. మైక్రోసాఫ్ట్ సహకారంతో రూపొందించిన ఏఐ స్టాక్ ద్వారా కలిగే ప్రయోజనాలపై డెమో ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.**గ్రామస్థాయిలో క్రీడలకు ప్రాధాన్యం** పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, విద్యుత్ సరఫరా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, ఉత్పత్తికి అవసరమైన నీటి లభ్యతపై సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.శాప్ ఆధ్వర్యంలో ఏడాది క్రీడా క్యాలెండర్‌ను రూపొందించాలని, పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలోనూ క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. 175 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును మెరుగుపరిచేందుకు నోడల్ అధికారుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.డేటా ఆధారిత పాలనలో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఏఐ లివింగ్ ల్యాబ్స్, యాప్‌లు, సమాచార విశ్లేషణ వినియోగాన్ని మరింత విస్తరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

**హైదరాబాద్: సెప్టెంబర్ 24**: ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను చేయాలని 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ భారతదేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించారని డిప్కే ఆరోపించారు. ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి, ఎవరు ఓటు వేయాలి , ఎవరు వేయకూడదు అనే విషయాన్ని ప్రభుత్వమే నిర్ణయిస్తోందని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా 13 కోట్లకు పైగా ఓట్లు తొలగించబడ్డాయి. ఇది చిన్న సంఖ్య కాదు, ఈ తొలగింపు మొత్తం ఓట్లలో సుమారు 13–14 శాతానికి సమానమని తెలిపారు.ఈ నేపథ్యంలో తాజా పత్రికా సమావేశంలో అభిజీత్ దీప్కే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మండిపడ్డారు. ఈ ఉదంతాలు ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశంలోనే అతిపెద్ద దేశద్రోహి అని నిరూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాబోయే 48 గంటల్లోగా ఆయన రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు తెరతీస్తామని అల్టిమేటమ్ జారీ చేశారు.

# నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 30న తన స్టేట్‌మెంట్‌ను నమోదు చేస్తామని కోర్టు చెప్పిందన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడాలని స్పీకర్ ప్రయత్నించారని, కానీ.. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పు ఆ ఎమ్మెల్యేలకు గుణపాఠంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతైనా వారికి కనువిప్పు కలగాలన్నారు. రాజ్యాంగ సంరక్షకుడిగా వ్యవహరిస్తానన్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇప్పుడేమి చేస్తున్నారని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో ఆయన రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీల అమలు ఏమైందని హరీశ్‌రావు ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా ఇప్పటివరకు డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని, సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చినా స్పీకర్ పట్టించుకోవడం లేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు మాటలతో కాలం గడుపుతున్నారని, రాష్ట్రం తిరోగమ నం దిశలో పయనిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో పేరు చెప్పి చేతులు దులుపుకొంటున్నారని, ప్రతిపక్షం గా ప్రభుత్వాన్ని నిలదీస్తే సహించలేక పోతున్నారని అన్నారు.

# ఖైరతాబాద్‌పై పార్టీల గురి

ఫిబ్రవరి లేదా మార్చిలో ఉప ఎన్నికలు

సుప్రీం తీర్పుతో మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో గుబులు

గెలుపుపై ఎవరి వ్యూహాలు వారివే..అభ్యర్థులపై కసరత్తు ప్రారంభం ఈ ఉప ఎన్నికతో

కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టేనా...?

సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు

బీఆర్ఎస్ ప్రణాళికలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 24**: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వేటు విషయంలో వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరిం చింది. ఆయన ఎమ్మెల్యే పదవికి అనర్హుడంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీలో చేరి ఆ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయడాన్ని తప్పు పట్టింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం కానుంది. ఈ తీర్పుతో మిగిలిన ఎనిమిది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), ఎం సంజయ్ కుమార్ (జగిత్యాల), కాలె యాదయ్య (చేవెళ్ల), టి ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్), అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి), బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి (గద్వాల) గుబులు పడుతున్నారు. ముఖ్యంగా కడియం శ్రీహరి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నారు. ఆయన కూతురు కడియం కావ్య వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి గెలిచారు. కడియం శ్రీహరిపైనా అనర్హత వేటు పడుతుందన్న ప్రచారం జరుగుతున్నది.ఫిరాయింపు ఎమ్మెల్యేల పిటిషన్లు కూడా హైకోర్టు విచారణలో ఉన్నాయి. తమ భవిష్యత్తు ఏమవుతుందోనన్న ఆందోళనలో వారున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో గోవా, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మార్చిలో మణిపూర్, ఉత్తరప్రదేశ్ ఎన్నికలుంటాయి. అయితే ఫిబ్రవరి లేదా మార్చిలో ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి కూడా ఉప ఎన్నికలు జరిగే అవకాశమున్నది. కాగా ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. ముఖ్యంగా 22-ఏ నిషేధిత భూములు, హైడ్రా, కరెంటు కోతలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగుల సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి అంశాలు ఉప ఎన్నికను ప్రభావితం చేయనున్నాయి. అయితే ఖైరతాబాద్ ఉప ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయా? ముందే నిర్వహిస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. **గెలిస్తేనే బీఆర్ఎస్‌కు భవిష్యత్తు**కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం పాలైంది. దీంతో ఆ పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో గెలిస్తేనే ఆ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న చర్చ జరుగుతున్నది. ఎలాగైనా సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ప్రణాళిక రచిస్తున్నది. అందుకోసం బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలని చూస్తున్నది. ఖైరతాబాద్ నుంచి పోటీ చేయాలని మన్నె గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, పీజేఆర్ తనయుడు పి విష్ణువర్ధన్‌రెడ్డి భావిస్తున్నారు. సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కూడా తన కుమారుడు తలసాని సాయికిరణ్‌యాదవ్‌ను బరిలోకి దింపాలని భావిస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ ఎవరిని పోటీ చేయిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇక బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పోటీ చేసే అవకాశమున్నది. కాంగ్రెస్‌కు మిత్రపక్షాలు టీజేఎస్, సీపీఐ మద్దతు ఇచ్చే అవకాశమున్నది. ఈనెల 27న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిసింది. ఖైరతాబాద్‌లో అభ్యర్థిని నిలబెడతారా? లేక వేరే పార్టీకి మద్దతు ఇస్తారా? అనే అంశంపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఇంకా స్పష్టతనివ్వలేదు. **కాంగ్రెస్ అభ్యర్థిగా మళ్లీ దానమే...?** ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందోనన్న ప్రచారం ఊపందుకున్నది. గెలుపు తమదే అని అధికార పార్టీ అంటే కాదు.. కాదు.. తమదేనంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ చెబుతున్నది.

గెలుపుపై ఎవరి వ్యూహాలు వారు రచిస్తున్నారు. కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పోటీ చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. అయితే ఖైరతాబాద్ నుంచి సి రోహిన్‌రెడ్డి, పి విజయారెడ్డి కూడా ఆశావహులుగా ఉన్నారు.

# వెల్‌కమ్...కామ్రేడ్

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనస్వాగతం పలికారు. మూడు సంవత్సరాల తర్వాత అమెరికాలో జిన్‌పింగ్ జరుపుతున్న తొలి పర్యటన పెద్ద పురోగతిని అందిస్తుందన్న అంచనాలు లేకపోయినప్పటికీ ఇరు దేశాల మధ్య 11 నెలలుగా కొనసాగుతున్న వాణిజ్య ఒప్పందాన్ని పొడిగించేందుకు అంగీకారం కుదిరింది. నవంబరులో ఈ ఒప్పందం కాలపరిమితి ముగియాల్సి ఉండగా వచ్చే సంవత్సరం జనవరి 10వ తేదీ వరకూ దీనిని పొడిగించాలని అంగీకారానికి వచ్చామని అమెరికా వాణిజ్య మంత్రి స్కాట్ బెస్సెంట్ చెప్పారు. చైనా ఉప ప్రధాని హే లిఫెంగ్‌తో బెస్సెంట్ జరిపిన తాజా చర్చల అనంతరం ఒప్పందం పొడిగింపుపై అంగీకారం కుదిరింది.

# లోతట్టు ప్రాంతాలపై నిఘా

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు.పిఠాపురంలోని సుద్దగడ్డ వాగు ముంపు పరిస్థితిపై పవన్ ఆరా తీశారు. ఉప్పాడ తీర ప్రాంతంలో పరిస్థితులను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రహదారులపై కూలిన చెట్లను వెంటనే తొలగించి రాకపోకలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగింపు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై ప్రతిపక్షాలు తమ విమర్శలను తీవ్ర తరం చేశాయి. తాజాగా బీజేపీ, చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ లపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఓట్లను దొంగిలిస్తున్నారని, దీనివల్ల ఎంపీలు చేసిన చట్టాలు చట్టవిరుద్ధం అవుతాయని ఆయన అన్నారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో గాంధీ మాట్లాడుతూ..కుమార్‌ను దేశద్రోహిగా అభివర్ణించారు.

ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం "నాశనం అవుతుంటే" కాంగ్రెస్ మౌనంగా చూస్తూ ఉండదని హెచ్చరించారు.

# పేదరిక నిర్మూలనకు డబ్బు మాత్రమే సరిపోదు

(మొదటి పేజీ తరువాయి)

కర్మాగారంలో కార్మికురాలిగా పనిచేసిన ఓ మహిళ, కేవలం రూ.60 వేల పెట్టుబడితో సొంతంగా ఇటుకల కర్మాగారం ప్రారంభించి, ఏడాదిలోనే 20 మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారని చెప్పారు. పరిశ్రమలు, ప్రభుత్వం, ప్రజల సమష్టి భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మార్పులు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు.పీ4 పథకం సహకారంతో రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని లోకేశ్ తెలిపారు. పాఠశాలల దత్తత కార్యక్రమంలో కంపెనీల భాగస్వామ్యం పెరుగుతోందన్నారు.విద్యార్థులకు చిన్ననాటి నుంచే జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. కుటుంబ బడ్జెట్ నిర్వహణ, వ్యవసాయం తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధితో పేద కుటుంబాలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకే వైసీపీ నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడలో ప్రశాంతంగా నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికీ రౌడీషీటర్లను రంగంలోకి దించి అస్తవ్యస్త పరిస్థితులు సృష్టించారని మంత్రి విమర్శించారు. ఐదారు జిల్లాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి రోడ్లపై అలజడి సృష్టించడం సరికాదన్నారు.ఏపీపీఎస్సీ వ్యవహారాలపై ప్రభుత్వం విచారణ జరుపుతోందని, కొన్ని అంశాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నాయని తెలిపారు. జగన్‌రెడ్డికి డీఎస్సీ, ఏపీపీఎస్సీ మధ్య తేడా కూడా తెలియదని మంత్రి విమర్శించారు.కోవిడ్ సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద నిలబెట్టిన విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. గురువులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపైనా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో ప్రజలకు తెలుసని, నాసిరకం మద్యం కారణంగా సుమారు 30 వేల కుటుంబాలు నష్టపోయాయని ఆరోపించారు.దర్యాప్తుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ నిరసనలు చేపడుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు.

# అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు.అయితే తాను 15 రోజుల క్రితం గుండెకు స్టంట్లు వేయించుకున్నానని, వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం కోలుకుంటున్నానని అంబటి రాంబాబు ఈడీకి తెలిపారు. పూర్తిగా కోలుకున్న తర్వాత ముందుగా అధికారులకు సమాచారం ఇచ్చి విచారణకు హాజరవుతానని, దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని సందేశం పంపారు. ఆయన సమాధానంపై ఈడీ అధికారులు ఇంకా స్పందించాల్సి ఉంది.ఇదే కేసులో మర్రి సుబ్బారెడ్డి, రాయపాటి పురుషోత్తమరావుల వాంగ్మూలాలను ఈడీ అధికారులు సెప్టెంబర్ 23న నమోదు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు మద్యం రవాణా చేసేందుకు సిగ్మా, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థలకు కాంట్రాక్టులు ఇచ్చిన వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది.తొలి కాంట్రాక్టు కాలంలో సుబ్బారెడ్డి, పురుషోత్తమరావు కలిసి సుమారు 59.14 లక్షల మద్యం పెట్టెలను రవాణా చేసినట్లు దర్యాప్తు వివరాల్లో పేర్కొంటున్నారు. సిగ్మా సంస్థ నుంచి రూ.15.44 కోట్లు అందుకున్నట్లు ఈడీ విచారణలో వెల్లడైనట్లు సమాచారం. సబ్‌కాంట్రాక్టులు, నిధుల లావాదేవీలు, అంబటి రాంబాబుతో ఉన్న సంబంధాలపై అధికారులు వారిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది.మద్యం రవాణా ఛార్జీలను అధికంగా పెంచడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ వ్యవహారంలో దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో అంబటి రాంబాబుకు జారీ చేసిన నోటీసులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# సాగునీటికి మరణ శాసనం రాసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే.తూడి మేఘ రెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.



పదేళ్ల అధికారంలో ఉండి తెలంగాణ నీటి హక్కులను కాపాడలేకపోయిన వారు ఇప్పుడు నీళ్లపై మాట్లాడటం హాస్యాస్పదం.జూరాల రైతుల పంటలను కాపాడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కర్ణాటక నుంచి నీటి విడుదల.కృష్ణా జలాలపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదు.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిజూరాల ఆయకట్టు పరిధిలో సాగు చేస్తున్న రైతుల పంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని, ఎగువ ప్రాంతాల నుంచి ఆశించిన స్థాయిలో నీటి ప్రవాహాలు రాక జూరాల ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో సంప్రదింపులు జరిపి జూరాలకు నీటిని విడుదల చేయించారని పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాగునీటి పరిస్థితులపై నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ర



25.09.2026 శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న గౌరవనీయ ఎన్.వి. రమణగారు, భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి

# వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు , శుభాకాంక్షలు తెలిపిన పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా



కర్నూలు , సెప్టెంబర్ 25





:- కర్నూలు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా కృతజ్ఞతలు , శుభాకాంక్షలు తెలియజేశారు.

శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాలులో మంత్రి టీజీ భరత్ గుప్తా విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... 45 సంవత్సరాల నుండి కర్నూలులో గణేష్ నిమజ్జనం ఘనంగా జరుగుతూ ఉన్నదని , ఈ సంవత్సరం ఎల్‌ఈనో ప్రభావంతో వర్షాలు లేక కేసీ కాలువ కు నీరు రాలేదని ఈ సందర్భంగా జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నిమజ్జనానికి ఏ విధంగా ఏర్పాటు చేయాలి అన్న విషయం పై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు.ఆ తర్వాత రాష్ట్ర మంత్రులు, అధికారుల తో చాలా మార్లు విచారించడం జరిగిందని తెలిపారు.సుంకేసుల బ్యారేజ్‌లో నీటి లభ్యత లేకపోవడం, గత రెండు దశాబ్దాల రికార్డులతో పోలిస్తే అత్యల్ప నీటి మట్టం ఉండటం వల్ల అక్కడి నుంచి కేసీ కెనాల్‌కు నీరు వచ్చే అవకాశం లేని పరిస్థితి నెలకొందన్నారు. ఉన్న కొద్దిపాటి నీటిని త్రాగునీటి అవసరాల కోసం నిలువ చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా నిర్ణయం తీసుకోవటానికి నిశ్చయించి ఈ నిమజ్జనం విషయానికి కూడా అత్యంత ప్రాముఖ్యత ఇస్తూ నన్నూరు టోల్గేట్ ,తడకనపల్లి మరియు ఉల్లిందకొండ హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లో నిమజ్జనం కు ఏర్పాట్లు చేయటం జరిగింది అని మంత్రి తెలిపారు.ఈ నేపథ్యంలో కేసీ కెనాల్‌లోని అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ ప్రాంతాల్లో అవసరమైన గోడలను నిర్మించి, సుమారు 600 మీటర్ల మేర ప్రాంతాన్ని ట్యాంక్ తరహాలో నీటి నిల్వ చేయడానికి సిద్ధం చేసి కర్నూలు నీటి సరఫరా కేంద్రం నుండి రోజువారీగా ట్రీట్మెంట్ తర్వాత వచ్చే నీరు, బ్యాక్‌వాటర్ తదితర మార్గాల ద్వారా సుమారు 20 లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీరు అందుబాటులోకి తెచ్చి నిమజ్జన సమయానికి అక్కడ దాదాపు 9 అడుగుల మేర నీటి మట్టం ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. దీనివల్ల భక్తులు, వినాయక విగ్రహాల ను నిమజ్జనం చేసుకునే అవకాశం కల్పించడం చేశామని అన్నారు. ప్రజలు సంతోషంగా కేసీ కెనాల్ లో నిమజ్జనం కార్యక్రమం చేసుకున్నారని తెలిపారు.పెద్ద విగ్రహాల వినాయక మండపాల నిర్వాహకులు స్వచ్ఛందంగా నన్నూరు టోల్గేట్ , ఉలిందకొండ తడకనపల్లి హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లలో నిమజ్జనాలు నిర్వహించుకున్నారని తెలిపారు.కర్నూలు నగరంలోని దాదాపు 2500 విగ్రహాలు నిమజ్జనము కొరకు తరలివచ్చాయని మంత్రి తెలిపారు. వినాయక నిమజ్జనాన్ని విజయవంతం చేసిన విధంగా ఈ విధమైన పట్టుదలతో కర్నూలు ను స్మార్ట్ సిటీగా చేసేందుకు కృషి చేస్తున్నానని , ఏ బి సి క్యాంపులలో హైకోర్టు బెంచ్ ఏర్పాట్లు తప్పక జరుగుతాయని , ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడారుకు నీటి సౌకర్యం వెంటనే ఏర్పడుతుందని తెలిపారు. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి కేటాయించిన 143 కోట్ల రూపాయలతో కర్నూలు ను అభివృద్ధి చేస్తామని మంత్రి భరత్ గుప్త తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్త ఈ నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసి అన్నివేళలా అందుబాటులో ఉండి ఘనంగా నిర్వహించిన కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ , పోలీస్ , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లు , ఇరిగేషన్ ఇంజనీర్లు , మత్స్యశాఖ , విద్యుత్ , మెడికల్ , ఎక్సైజ్ అగ్నిమాపక దళం , ఆర్ అండ్ బి , ఆర్ టి సి , రెవిన్యూ , గణేష్ ఉత్సవ సమితి , గాయత్రి గో సేవ సంస్థ మొదలగు సిబ్బంది అందరికీ పేరుపేరును చదివి శుభాకాంక్షలు , కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ... మంత్రి భరత్ గుప్త గారి ఆదేశాల మేరకు కేసీ కెనాల్ మరియు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ లో నిమజ్జనం కు ఏర్పాట్లు ఘనంగా చేశామని అనుకున్న దానికంటే ఎక్కువ విగ్రహాలు నిమజ్జనాలు పూర్తి చేసుకున్నాయని తెలిపారు. కేసీ కెనాల్ నీటిని శుభ్రపరచడానికి మంత్రి భరత్ గుప్త కంపెనీ ద్వారా దాదాపు 8 లక్షల రూపాయల విలువ చేసే హైపో ద్రావణము మరియు ఆలం ను వినియోగించటము జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరగటానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. హెచ్.ఏన్.ఎస్.ఎస్ చీఫ్ ఇంజనీర్ కబీర్ మాట్లాడుతూ... మంత్రి భరత్ గారి కృషి వలన కెనాల్ పంప్ హౌస్ లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా , వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ఘనంగా జరిగిందని ఇందులో మున్సిపల్ కమిషనర్ ముఖ్య భూమిక పోషించారని తెలియజేశారుఎస్.ఈ. రాజన్ బాబు మాట్లాడుతూ... గతంలో 2017 లో నేను డిఈ గా ఉన్నప్పుడు కేసీ కెనాల్ లో ఈ విధంగానే గోడలు కట్టి నిమజ్జనానికి సహకరించాన ని ఇప్పుడు ప్రత్యేకమైన పరిస్థితులలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి అతి తక్కువ సమయంలో అందరి సహకారంతో ఘనంగా కార్యక్రమం నిర్వహించగలిగామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ రమణమూర్తి , ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శైలేశ్వర్ , ఆర్ అండ్ బి ఇంజనీర్ సునీల్ రెడ్డి , డాక్టర్ రఘు , డీడీ ఫిషరీస్ రంగనాథ్ , ఎలక్ట్రికల్ ఇంజనీర్ సుబ్బన్న , మంత్రి ఓ ఎస్ డి తిరుపాల్ బాబు , గణేష్ ఉత్సవ సమితి మరియు గాయత్రి గో సేవ సభ్యులు జగదీష్ గుప్తా , గోరంట్ల రమణ , రంగ స్వామి , వేణుగోపాల్ మొదలగువారు ఈ కార్యక్రమంలో తమ అనుభవాలను తెలుపుతూ మంత్రి టీజీ భరత్ గుప్త మరియు అధికారులను అభినందిస్తూ ప్రసంగించారు. ఈ సమావేశానికి నిమజ్జన కార్యక్రమంలో పాలుపంచుకున్న అధికారులు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**నోవీ పాఠశాల యందు విద్యార్థులకు కంటి పరీక్షలు.**



తుగ్గలి:ఉదయం న్యూస్: మండల కేంద్రమైన తుగ్గలిలో గల నోవి పాఠశాల యందు మెడికల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఆశా కార్యకర్తలు శుక్రవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఉచితంగా అందజేశారు.వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న ఎన్.డి.డి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో నులిపురుగుల నివారణ కొరకు ఈ టాబ్లెట్లను అందజేస్తున్నట్లు ఆశా కార్యకర్తలు ఆనందమ్మ,ఎస్తేరమ్మ లు తెలియజేశారు. ఈ ఆల్బెండజోల్ మాత్రల ద్వారా పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపాన్ని తగ్గించవచ్చు అని వారు తెలియజేశారు. అదేవిధంగా నోవి పాఠశాల యందు పగిడి రాయి ప్రభుత్వ వైద్యశాల కంటి డాక్టర్ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు.కంటి చూపు మందగించిన విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తుందని ఆయన విద్యార్థులకు తెలియజేశారు.కళ్ళ సంరక్షణ కొరకు చేయవలసిన పనులను, ఆహార అలవాట్లను డాక్టర్ హనుమత్ రెడ్డి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తి..

ఆళ్లగడ్డలో నమామి భారతం కార్యక్రమాలను ప్రారంభించిన సీఐ

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ భారతి విద్యా మందిరంలో శుక్రవారం వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నమామి భారతం కార్యక్రమాలను నిర్వహించారు. టౌన్ సిఐ నాగరాజరావ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల గౌరవాధ్యక్షులు టిఎంసి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యా భారతి అఖిల భారతీయ విద్యాసంస్థాన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని శిశు మందిరాలలో ఈ రోజు పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సామూహిక వందేమాతరం గానాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గుండా శివకుమార్, సమితి కార్యదర్శి మురళీధర్ సభ్యులు గంగాధర్, కోశాధికారి వజ్రాలు, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళల కోసం నమో డ్రోన్ దీదీ..!



**- మహిళలకు కేంద్రం కొత్త పథకం**

**- నేడు కర్నూలులో డ్రోన్, సోలార్ ఎగ్జిబిషన్**

**- ప్రారంభించనున్న మంత్రి టీజీ భరత్**

కర్నూలు, సెప్టెంబరు 25: రోజు రోజుకు డ్రోన్ వినియోగం పెరుగుతున్న కారణంగా ఆ రంగంలో ఔత్సాహిక మహిళలకు శిక్షణ, ఉపాధి కల్పనకు కొత్త పథకాన్ని రూపొందించింది. నమో డ్రోన్ దీదీ అనే పేరుతో రూపొందించారు. ఈ పథకంతో పాటు డ్రోన్ వినియోగంపై మహిళలకు, యువతకు అవగాహన కల్పించేందుకు శనివారం కర్నూలులోని కిసాన్ ఘాట్ సమీపంలోని ఫన్ అండ్ ఫుడ్ హోటల్ లో గరుడ, అఖిల్ కంప్యూటర్స్ సంయుక్తంగా డ్రోన్, సోలార్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రివర్యులు టీజీ భరత్ ప్రారంభించనున్నారు. మారుతున్న కాలాన్ని బట్టి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ముందుకు సాగాలన్న ఉద్దేశ్యం అందరిలోనూ ఉంది. అయితే ఇందుకు తగిన ప్రోత్సాహం, శిక్షణ, పూర్తి స్థాయి అవగాహన లేమి కారణంగా యువత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో వెనుకబడిందన్న అభిప్రాయం ఉంది. ప్రస్తుతం సాంకేతిక రంగాన్ని శాసిస్తున్న డ్రోన్ వినియోగంపై యువతలో తగిన అవగాహన కల్పించి శిక్షణ ఇప్పిస్తే వారికి ఉపాధితో పాటు ఆధునిక సాంకేతికత అందించే సత్ఫలితాలు ఉపాధిని కల్పిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్రం పొదుపు మహిళలకు డ్రోన్ వినియోగంలో అవగాహన కల్పించి శిక్షణ ఇప్పించడగానికి ప్రణాళికను సిద్ధం చేసింది. నమోదు డ్రోన్ దీదీ అన్న పేరుతో శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వనున్నారు. ఈ క్రమంలో కర్నూలు నగరరానికి చెందిన అఖిల్ కంప్యూటర్స్, డ్రోన్ రంగంలో నిష్ణాతులైన గరుడ ఏరో స్పేస్ సంస్థ సంయుక్తంగా శనివారం ఒక ఎగ్జిబిషన్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. డ్రోన్ విషయానికి వస్తే ఇప్పటి వరకు ఫోటోగ్రఫీలో వినయోగించే డ్రోన్‌లు మాత్రం అందరికీ తెలుసు. అయితే వ్యవసాయ రంగంలో కూడా డ్రోన్ వినియోగం ఇపుడిపుడే పెరుగుతోంది. డ్రోన్ సహాయంతో పంటలపై పురుగు మందుల పిచికారీ, రసాయన ఎరువులను చల్లడం వంటివే కాకుండా పంట పొలాలను కాపడుకునేందుకు డ్రోన్ సహాయంతో తమ పొలం చుట్టూ కాపలాగా కూడా డ్రోన్‌లను వినియోగించుకోవచ్చని నిపుణులు వెల్లడిస్తున్నారు. నమో డ్రోన్ దీదీ పథకంలో మెప్మా, డిఆర్‌డిఎ అధికారులు ఎంపిక చేసిన మహిళలకు అయిదు నుంచి వారం రోజుల పాటు ఉచిత శిక్షణ అనంతరం వారికి సర్టిఫికేటు ఇవ్వనున్నారు. ఈ సర్టిఫికేటు ఆధారంగా వ్యవసాయ, ఫోటోగ్రఫీ డ్రోన్‌ల కొనుగోలులో కూడా అత్యధిక సబ్సిడీతో అందించనున్నారు. సాధారణంగా డ్రోన్ పైలట్ కావడానికి 10వ తరగతి కనీస విద్యార్హత అయినప్పటికీ నమో డ్రోన్ దీదీ పథకంలో సాధారణ విద్యార్హతతో శిక్షణ, సర్టిఫికేటు ఇస్తామని గరుడ ఏరో స్పేస్ ప్రతినిధి జేవీ అరవింద్ తెలిపారు. ఇక సాధారణ యువతకు వ్యవసాయ, ఫోటోగ్రఫీ, నిఘా విభాగం, వ్యవసాయ భూముల సర్వే డ్రోన్‌లతో పాటు రక్షణ రంగంలో కూడా డ్రోన్ వినియోగంపై శిక్షణ ఇస్తామన్నారు. కనీస విద్యార్హత 10వ తరగతి అని పేర్కొన్నారు. వీరికి డిజిసిఎ ఆధ్వర్యంలో జారీ చేసే డ్రోన్ పైలట్ లైసెన్సు ఇస్తామని వెల్లడించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఉన్న రిమోట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ద్వారా డిజిసిఎకు డ్రోన్ పైలట్ లైసెన్సు ద్వారా వ్యవసాయ రంగంలో భూములను సర్వే చేయడానికి పోలీసు శాఖలో నిఘా విభాగంలో, రక్షణ రంగంలో తగిన ఉపాధి అవకాశాలు లభిస్తాయని గరుడ ఏరోస్పేస్ ప్రతినిధి స్పష్టం చేశారు. వీరికి తమ సంస్థ ద్వారా ఇస్తున్న శిక్షణ, పైలట్ లైసెన్స్ కోసం నామమాత్రపు ఫీజు ఉంటుందని వెల్లడించారు. ఈ శిక్షణ వారం నుంచి 15 రోజుల పాటు ఇస్తామని స్పష్టం చేశారు.

సోలార్ విద్యుత్తు ఉత్పత్తిపై ఎగ్జిబిషన్: డ్రోన్ వినియోగంతో పాటు మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కూడా ఎంతో అవసరమని ప్రజలకు వివరించేందుకు సోలార్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు అఖిల్ కంప్యూటర్స్ అధినేత భూమా కిషోర్ తెలిపారు. గృహ వినియోగానికి సంబంధించి సోలార్ విద్యుత్తు ఉత్పత్తితో సాధారణ గృహావసరాలతో పాటు వ్యవసాయ రంగంతో మోటార్‌లకు సైతం సోలార్ విద్యుత్తు ఉత్పత్తిపై అవగాహన కల్పించడమే ఎగ్జిబిషన్ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత ఎల్‌నినో కారణంగా భవిష్యత్తులో జల విద్యుత్తు వినియోగం పూర్తి స్థాయిలో పడిపోయే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా విద్యుత్తు కష్టాల నుంచి బయటపడవచ్చని ఆయన అన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి వినియోగంపై ఈ ఎగ్జిబిషన్‌లో ప్రజలు అన్ని వివరాలు స్పష్టంగా వివరిస్తామని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ ప్రారంభానికి మంత్రి టీజీ భరత్ వస్తున్నారని ఆయన ఆధ్వర్యంలో డ్రోన్, సోలార్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# ఆళ్లగడ్డ లో దోమల నివారణకు గంభూషియా చేప పిల్లలు విడుదల

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లోతట్టు ప్రాంతాలలో, స్థానిక కడప రోడ్డు లోని ఆళ్లగడ్డ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లోతట్టు ప్రాంతాలలో, స్థానిక కడప రోడ్డు లోని గని గుంతలలో శుక్రవారం 1000 కి పైగా గంబుషియా చేప పిల్లలను వదిలినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. ఈ చేపలు దోమల లార్వాలను తినడం ద్వారా దోమల నియంత్రణకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహ, హెల్త్ ఆఫీసర్ వంగల దస్తగిరి రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి

శివచంద్రారెడ్డి, శానిటరీ కార్యదర్శి కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.గని గుంతలలో శుక్రవారం 1000 కి పైగా గంబుషియా చేప పిల్లలను వదిలినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. ఈ చేపలు దోమల లార్వాలను తినడం ద్వారా దోమల నియంత్రణకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహ, హెల్త్ ఆఫీసర్ వంగల దస్తగిరి రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, శానిటరీ కార్యదర్శి కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్లోబల్ ఎడ్యుకేషనల్ అవార్డు గ్రహీత కుమారి జీవితకు ఘన సన్మానం

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విధులు నిర్వహిస్తున్న కుమారి జీవితకు ఈ నెల 13న గుంటూరులోని మెడికల్ కాలేజీలో ఆల్ ఇండియా గ్లోబల్ ఎడ్యుకేషనల్ అవార్డు--2026 లభించిన సందర్భంగా శుక్రవారం రోజున సాధన విద్యానికేతన్ పాఠశాల యందు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ప్రవీణ,రమా వెంకటేశ్వర్లు హాజరై పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కుమారి జీవిత కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ విద్యారంగంలో సేవలందిస్తూ ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ ఎడ్యుకేషనల్ అవార్డు అందుకోవడం పాఠశాలకు,విద్యార్థులకు గర్వకారణమని అన్నారు. ఆమె సేవలు మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ పరిశీలించిన ప్రోగ్రాం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



అధికారి జగదీష్ చంద్ర రెడ్డి:శిరివెళ్ల శుక్రవారం నాడు డాక్టర్ ముకేశ్ ఆధ్వర్యంలో స్థానిక ఆసుపత్రి పరిధిలో నిర్వహిస్తున్న ఆల్బెండజోల్ పంపిణీ కార్యక్రమాన్ని పోగ్రామ్ అధికారి జగదీష్ చంద్ర రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వయంగా విద్యార్థులకు మాత్రలను మింగించి కార్యక్రమం అమలును మాత్రల పంపిణీనీ మరియు రికార్డులను పరిశీలించారు. ఏడాదికి రెండుసార్లు ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో100% లక్ష్యంగా మాత్రలను ఇప్పించాలని గైరు హాజరైన వారికి అక్టోబర్ 5వ తేదీ మాపప్ రోజున మాత్రలు మింగించాలని తెలిపారు. చేతుల పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సంరక్షణ పై పిల్లలకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి విద్యార్థులకు డెమో చేసి చూపించారుఆల్బెండజోల్ మాత్రలు సురక్షితమైనవి అని ఎలాంటి అపోహలు లేకుండా పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల నుండి రక్షణ పొంది ఆరోగ్యవంతులుగా ఉండాలని డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి సూచించారుఈ కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయులు నాయక్ సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతి విద్యా మందిరం పాఠశాలలో వందేమాతరం

**గీతం 150 సంవత్సరాలు వేడుకలు**

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ భారతి విద్యా మందిరం రామాలయం పాఠశాలలో వందేమాతరం గీతము 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతర గీతాన్ని పాఠశాలలో11 గంటలకు చదువుకుంటున్న పిల్లలు పోషకులు మాతాజీలు ముఖ్యఅతిథిగా వచ్చిన డాక్టర్ రామ గోపాల్ రెడ్డి సార్ గారు, ప్రధాన కార్యదర్శి సత్యప్రసాదు వక్త రాధాకృష్ణ శంకర్ రెడ్డి కోశాధికారి పుల్లయ్య రోటరీ క్లబ్ మహిళా విభాగం తదితరులు పాల్గొన్నారు

# కరువు నివారణ చర్యలను పశు యజమానులు సద్వినియోగం చేసుకోవాలి...పశువైద్యాధికారి బాలకృష్ణ

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కరువు నివారణ చర్యలను పశు యజమానులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి బాలకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు నివారణ చర్యలలో భాగంగా తుగ్గలి మండలం జొన్నగిరి కి చెందిన పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను అందజేశామన్నారు. కరువు నివారణ చర్యలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ వారు పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను జొన్న ,మొక్కజొన్న అందజేయుచున్నారని మొత్తం ధర 460 రూపాయలు కాగా 75 శాతం సబ్సిడీతో రైతు చెల్లించాల్సిది రూ. 115 మాత్రమే అని ఆయన రైతులకు తెలియజేశారు. అలాగే బహువర్షిక పశు గ్రాసాలు పెంచుకునుటకు ఉపాధి హామీ వారి ఆర్థిక సహాకారం తో ఒక ఎకరాకు 56000 రూపాయలు రెండు సంవత్సరాలకు గాను పాడి రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. ఉపాధి హామీ వారి ఆర్థిక సహాకారం తో కమ్యూనిటీ భూముల్లో సామూహిక పశు గ్రాసాల పెంపకం చేస్తే రెండు సంవత్సరాలకు గాను 69000 రూపాయలను అందజేస్తుందని ఆయన తెలియజేశారు. పశుపోషకులకు 50 శాతం రాయితీపై సమీకృత దాణా 50 కేజీల ప్యాకెట్ మొత్తం ధర 1110 కాగా 50 శాతం రాయితీపై రైతు చెల్లించాల్సిది రూ. 555 మాత్రమే చెల్లిస్తే దాణా సరఫరా చేస్తారని ఆయన రైతులకు తెలియజేశారు. ఈ పశు గ్రాస పంటల సాగు ద్వారా తక్కువ నీటితో అధిక పశుగ్రాస ఉత్పత్తి సాధ్యమవుతుందని,అలాగే పశువులకు పోషకాహార విలువలు గల మేత అందుబాటులో ఉండుట వలన పాల ఉత్పత్తి పెరుగుటకు దోహదపడునని,కరువు పరిస్థితుల్లో పాడి రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆయన రైతులకు వివరించారు. తుగ్గలి మండలంలోని పాడి రైతులు కరువు నివారణకు ఈ అవకాశాన్ని వినియోగించుకొని,పశు గ్రాసాలు పెంచుకోవాలని,సబ్సిడీ పథకం ద్వారా పశుగ్రాస విత్తనాలను, సమీకృత దాణా పొందవలసిందిగా పశు సంవర్ధక శాఖ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు గొర్రెల సంఘం ప్రెసిడెంట్ నాగప్ప,చంద్రన్న, అటెండర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు, ఆరోపణలు తగవు

**రాయచోటి, సెప్టెంబర్ 25: (ఉదయం ప్రతినిధి)**



రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండలంలోని మట్టి పెద్దూరులోని తాము కొనుగోలు చేసిన స్థలంపై కొందరు చేస్తున్న ఆరోపణలు ,రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రోజు పై చేస్తున్న అసత్య ప్రచారాలు ఇంతటితో మానుకోవాలని మట్టి పెద్దూరు సహకార సంఘం అధ్యక్షులు అప్పలనేని నాగరాజు నాయుడు ఇతర టిడిపి గ్రామ నాయకులు హితువు పలికారు. శుక్రవారం రాయచోటిలో విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడారు. సొంత స్థలంపై మా స్థలానికి సంబంధించి అన్ని ఆధారాలు మా వద్ద ఉన్నాయి. ఆ స్థలాన్ని మేము ఇటీవల శుభ్రం చేసుకున్నాం. కానీ స్థలం మాది అని మా గ్రామానికి చెందిన తాండ్ర స్వామికొండ , ఆయన భార్య కళావతి ఇద్దరూ కొందరు వైసీపీకి చెందిన కార్యకర్తల ప్రోద్బలంతో ప్రతి రోజు దుష్ప్రచారం చేస్తున్నారు. వీడియోలు తీసి వైసీపీకి చెందిన వారి సహకారంతో సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తుండడం మాకు మనో వేదనను కలిగిస్తోంది. అందులో మా పార్టీకి చెందిన నాయకుల పేర్లు కూడా వాడుకుంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారు. నిరాధారమైన ఆరోపణలు కూడా చేస్తున్నారు .దీనిపై మేము పరువునష్టం దావా వేస్తాం...అని మట్టి సహకార సొసైటీ చైర్మన్ అప్పలనేని నాగరాజ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలో నేతాజీ కూడలి సమీపంలో అదే గ్రామానికి చెందిన గుదె వెంకట్రామ్ ప్రసాద్, యద్దలపల్లి నంద కుమార్, సంతోష్, మరి కొందరితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగరాజ నాయుడు మాట్లాడుతూ మా స్వగ్రామం వీరబల్లి మండలం మట్లి పెద్దూరులో నంబా నాగభూషణం, నంబా నగేష్ లకు చెందిన స్థలాన్ని వారి దగ్గర మా తండ్రి వెంకటసుబ్బయ్య 2002 సంవత్సరంలో కొన్నారు. అప్పటి నుంచి స్థలం మా అధీనంలోనే ఉన్నది. ఇటీవల మా అన్నదమ్ములం మాకు చెందిన ఆస్తిని బాగా పరిష్కారాలు చేసుకోవాలని నిర్ణయించి పెద్ద మనుషుల సమక్షంలో స్థలాన్ని మాతమ్ముడు అప్పలనేని నాగార్జున కు నేను ఈ నెల 11 వ తేదీన రాయచోటి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించాను. కానీ మా ఊరికి చెందిన తాండ్ర స్వామికొండ కుటుంబ సభ్యులు భూ వివాదం కారణంగా వారికి చెందిన ఆస్తులను కొన్ని ఏళ్లుగా బంజరు పెట్టుకున్నారు. తాండ్ర స్వామికొండ, ఆయన భార్య కళావతి ఇద్దరు గత కొన్ని రోజుల క్రితం మా ఇంటి దగ్గరకు వచ్చి మీ స్థలంలో కొద్ది రోజుకు చెత్త వేసుకుంటాం అని అడిగారు. మానవతా దృక్పథంతో మేము ఆలోచించి కొద్దిరోజులు వేసుకోండి అని చెప్పాము. ఇటీవల మా అన్నదమ్ములం బాగపరిష్కారం చేసుకునే క్రమంలో అక్కడ ఉన్న చెత్త దిబ్బను తీసివేయాలని తెలియజేయగా అలాగే తొలగిస్తాం అని భార్యాభర్తలు ఇద్దరు చెప్పారన్నారు. కానీ మాకు తెలియకుండా తాండ్ర స్వామికొండ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు అని తెలిసి మా స్థలంలో మేము శుభ్రం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కానీ కొందరు వైసీపీ కి చెందిన కార్యకర్తల ప్రోద్బలంతో మాపై కేసు పెట్టడమే కాకుండా విడియోలు తీయించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా మా పార్టీకి చెందిన నాయకులపై కూడా దుష్ప్రచారాలు చేస్తున్నారని, వారికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మాకు చెందిన స్థలంలో మేము శుభ్రం చేసుకోవడం తప్పా..., మానవతా దృక్పథంతో కొద్ది రోజులు చెత్త వేసుకోండి అని చెప్పడం తప్పా అని అడుగుతున్నానన్నారు. మాపై, మా నాయకులపై తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేసిన వారిపై పరువునష్టం దావా వేస్తామని తెలిపారు.

అధికారులు సమగ్ర విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని కోరుతున్నానన్నారు. మాట్లాడుతున్న సహకార సంఘం అధ్యక్షులు నాగరాజు నాయుడు

# ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను కాపాడాలి - ఎన్నికల నిఘా వేదిక విజ్ఞప్తి.

**జగ్గయ్యపేట , సెప్టెంబర్ 25, (ఉదయం న్యూస్)**



ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణవాయువు వంటిది ఓటు హక్కుని, 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హులైన పౌరుడికి రాజ్యాంగబద్ధంగా ఓటు హక్కు కల్పించడం, పారదర్శకంగా ఓటర్ల జాబితాను నిర్వహించడం ఎన్నికల కమిషన్ ప్రథమ బాధ్యతని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర సమన్వయకర్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇటీవల కేంద్ర ఎన్నికల కమిషన్‌లో జరుగుతున్న పరిణామాలు, ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు జాబితా సవరణల్లో చోటుచేసుకుంటున్న సాంకేతిక, పరిపాలనాపరమైన ఇబ్బందులపై పత్రికల్లో వచ్చిన కథనాలు తీవ్రమైన చర్చకు దారితీశాయన్నారు. ప్రధానంగా ఓటర్ల నమోదు పక్రియ, ఎస్ఐఆర్ (ూ×=) నిర్వహణ విధానంలో ఎదురవుతున్న అవరోధాలు, మరియు కమిషన్ అంతర్గతంగా సభ్యుల మధ్య వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాలు ప్రజాస్వామ్యవాదులను, సాధారణ పౌరులను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు.

ప్రజాస్వామ్యంలో పౌరులకు తమ ఓటు హక్కు వినియోగం పై పూర్తి నమ్మకం ఉండాలన్నారు. సాంకేతిక నిబంధనలు లేదా పరిపాలనాపరమైన ఆంక్షల వల్ల ఏ ఒక్క అర్హుడైన పౌరుడు కూడా ఓటు హక్కుకు దూరం కాకూడదని తెలిపారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్ పై ప్రజల్లో ఉన్న విశ్వసనీయత దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత కమిషన్ పైనే ఉందన్నారు.

పారదర్శకత -- నిష్పక్షపాత విధానం లోనే ఓటర్ల జాబితా చేర్పులు, మార్పుల ప్రక్రియ అత్యంత సులభంగా జరగాలన్నారు . నిబంధనల పేరుతో అర్హులైన కొత్త ఓటర్ల దరఖాస్తులు నిరాకరణకు గురికాకుండా చూడాలన్నారు . ఎన్నికల కమిషన్‌లోని అధికారుల మరియు సభ్యుల మధ్య పూర్తి స్థాయి సమన్వయం, పారదర్శకత ఉండాలన్నారు. అంతర్గత విభేదాలు లేదా విధానపరమైన లోపాలు ఓటర్ల హక్కులపై ప్రభావం చూపకూడదన్నారు .

రాజ్యాంగం అందించిన సార్వజనీన ఓటు హక్కును కాపాడటానికి, వ్యవస్థల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడానికి తక్షణమే అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాలన్నారు .

ప్రజాస్వామ్య ప్రక్రియను సుసంపన్నం చేయడానికి, నిష్పక్షపాతమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎన్నికల కమిషన్ తక్షణమే సానుకూలంగా స్పందిస్తుందని కర్లపాటి ఆశాభావం వ్యకతం చేశారు.

# ఐసీసీ చైర్మన్ జైషాతోమంత్రి నారా లోకేష్,ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని చిన్ని, ఏ సి ఏ సెక్రటరీ ఎంపీ సాన సతీష్ బాబు భేటీ



**(ఉదయం న్యూస్ )**

ఏపీలో క్రికెట్ విస్తరణ, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధిపై కీలక చర్చదసరా శరన్నవరాత్రి వేడుకలు, విజయవాడ ఉత్సవ్‌కు జైషాకు ప్రత్యేక ఆహ్వానం (అహ్మదాబాద్ )ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా రంగానికి బలమైన పునాది వేయడం, రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్‌ను విస్తరించడం లక్ష్యంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు, విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) కీలక భేటీ నిర్వహించారు. అహ్మదాబాద్‌లో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాజ్యసభ సభ్యుడు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సానా సతీష్ బాబుతో కలిసి ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చైర్మన్ జైషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. విశాఖపట్నంను క్రీడా కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడం, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు క్రికెట్‌ను విస్తరించడం, గ్రామస్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. అదేవిధంగా మహిళా క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించడం, మహిళా క్రికెట్‌ను మరింత బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్‌కు అవసరమైన శిక్షణా వేదికలను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోని క్రికెట్ స్టేడియంల అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధునీకరణ, క్రీడాకారులకు మెరుగైన శిక్షణా సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలను ఏసీఏ అధ్యక్షుడు చిన్ని ఐసీసీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ, క్రికెట్‌తో పాటు ఇతర క్రీడల అభివృద్ధిపై ఐసీసీ చైర్మన్ జైషా కలిగిన ముందుచూపు, దార్శనికత ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. క్రీడా రంగంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం, వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో జైషా సూచనలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్‌ను నగరాలకే పరిమితం చేయకుండా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు విస్తరించే దిశగా ఏసీఏ కృషి చేస్తుందని చిన్ని తెలిపారు. మహిళా క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు రాష్ట్రంలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. దసరా వేడుకలకు జైషాకు ప్రత్యేక ఆహ్వానం

క్రీడా

అంశాలపై

చర్చతో పాటు విజయవాడలో జరగనున్నదసరా శరన్నవరాత్రి వేడుకలకు ఐసీసీ చైర్మన్ జైషాను ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రత్యేకంగా ఆహ్వానించారు. విజయవాడలో ఘనంగా నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని జైషాను కోరారు. అదేవిధంగా విజయవాడ నగర ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటి చెప్పేలా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్‌కు కూడా జైషాను ప్రత్యేకంగా ఆహ్వానించారు. విజయవాడ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆధ్యాత్మిక వైభవాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేసేలా విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహించనున్నట్లు చిన్ని వివరించారు. క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు విజయవాడ నగర సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఆళ్లగడ్డలో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరంలో శుక్రవారం వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నమామి భారతం కార్యక్రమాలను నిర్వహించారు. టౌన్ సిఐ నాగరాజరావ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల గౌరవాధ్యక్షులు టిఎంసి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యా భారతి అఖిల భారతీయ విద్యాసంస్థాన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని శిశు మందిరాలలో ఈ రోజు పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సామూహిక వందేమాతరం గానాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గుండా శివకుమార్, సమితి కార్యదర్శి మురళీధర్ సభ్యులు గంగాధర్, కోశాధికారి వజ్రాలు, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## భూమా కిషోర్ రెడ్డి ఆరోపణలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



భూమా కిషోర్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణల పైన మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆళ్లగడ్డ మండల కన్వీనర్ హరికుమార్ రెడ్డి ,మార్తల విష్ణువర్ధన్ రెడ్డి ,మెట్ల భాస్కర్....మా చిన్నాయన భూమా కిషోర్ రెడ్డి గారు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయనకు పదవి రావడం సంతోషమే. కానీ, ఒక విషయం మాత్రం ఆయన గుర్తుంచుకోవాలి. తన సంస్థలో ఏం జరుగుతుందో తెలుసుకోలేని వ్యక్తి, రాష్ట్ర ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారు? అని ప్రశ్నించిన మార్తల విష్ణువర్ధన్ రెడ్డి....చందలూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు సంజీవకుమార్ ఘటనలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఈ ఘటనలో ఎవరైనా తప్పు చేసి ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఒక దళిత యువకుడిని అన్యాయంగా ఇబ్బంది పెట్టారనే ఆరోపణలు వస్తున్నప్పుడు, వాటిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత భూమా కిషోర్ రెడ్డి మీపై ఉంది.సంజీవకుమార్ ఘటనలో మీ పాత్ర ఏమిటో ప్రజలకు స్పష్టం చేయండి. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారిపై ఆరోపణలు చేయడానికి ఆధారాలు ఉంటే బయటపెట్టండి. ఆధారాలు లేకుండా రాజకీయ విమర్శలు చేయడం సరికాదు.ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతోంది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, నిర్మించిన సీసీ రోడ్లు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ఒకసారి పరిశీలించండి. భూమా కిషోర్ రెడ్డి మీకు అవకాశం ఉంటే గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోండి.భూమా అఖిలప్రియ గారు, భార్గవ్ రామ్ గారిపై విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలి. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజం. అయితే వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదు.మా ఎమ్మెల్యే గారిపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు ... సంజీవకుమార్‌కు న్యాయం జరగాలి. ఈ ఘటనలో వాస్తవాలు బయటకు రావాలి. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.సంజీవకుమార్ కోళ్ల ఫారంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. కోళ్ల ఫారం నిర్వహణలో కంపెనీలతో ఒప్పందాలు, కోళ్ల పెంపకం, వాటి విక్రయాలు వంటి అంశాలు ఉంటాయి. ఈ వ్యవహారంలో కంపెనీలకు సంబంధించిన నిబంధనలు ఉంటాయి వాటిని తిరిగి మళ్ళీ కంపెనీలకే ఇవ్వాల్సి ఉంటుంది అలా గిట్టుబాటు కావడం లేదని సంజీవ్ కుమార్ అనే వ్యక్తి తోనే దొంగతనం చేపించి వాటిని పక్కకు అమ్ముకునేవారు ఇది కంపెనీలకు తెలియడంతో సంజీవ్ కుమార్ పై నింద వేసి ఒక దళితులపై దాడి చేసి ఆత్మహత్య చేసుకున్న దానికి భూమా కిషోర్ రెడ్డి కారకులయ్యారు.. సంజీవ్ కుమార్ ఆధీనంలోనే సిసి కెమెరాలు ఉన్నాయి అవి ఉన్నాయని తెలిసి ఎలా దొంగతనం చేస్తాడు అంటే మీరే దొంగతనం చేయించి కంపెనీలకు బయటపడడంతో ఇతన్ని దొంగలు చేశారు ఇది ప్రజలకు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు

## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల డిగ్రీ కళాశాలలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని మేరా యువ భారత్ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఎర్రగుంట్లలోని గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, డ్రాయింగ్, ప్రసంగం తదితర పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ మరియు మేరా యువ భారత్ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మేరా యువ భారత్ ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కృష్ణగిరి మండలంలో బిజెపి వనపర్తి మండలాధ్యక్షులు సందా వెంకటేష్ ఆధ్వర్యంలో పండిట్ శ్రీ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



25. 9. 2026 పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయులు జయంతిసందర్భంగా వనపర్తి మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో వనపర్తి మండల ఇన్చార్జి సురగౌని రంగస్వామి గౌడ్ వనపర్తి మండలంలోని క్రిష్ణగిరి గ్రామంలోఘనంగా జయంతి చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనసంఘ వ్యవస్థాపికుడు ఏకాత్మ మానవతవాద సిద్ధాంతకర్త దీన్ దాయళ్ ఉపాధ్యాయలు సెప్టెంబర్ 25 1916 ఫిబ్రవరి 11 1967లో జన సంఘ అధ్యక్షుడు పదవి చేపట్టాడు భారతీయ రాజకీయాల్లో సమాజ సేవలో ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప నాయకుడు పదవిలోనే కొనసాగుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ మరణంతరం పార్టీ బాధితులను భుజాన వేసుకొని విజయపతంలో నడిపించారు అలాగే ఆర్ఎస్ఎస్ వారపత్రిక పంచాజన్య లక్నో దినపత్రిక స్వదేశీయులకు సంపదకియులగా వ్యవవరించారు భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్ర సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మత మానవతా వాది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి గ్రామ బూతు అధ్యక్షులు నాగరాజు మరియు మండల ఉపాధ్యక్షులు యాదగిరి జిల్లా సీనియర్ నాయకులు బాలరాజ్ బిజెపి4 వార్డ్ నెంబరు సురేషు జమ్ములు = శశికుమార్్ా తిరుపతి = సురేషు ఎభారత్ా సురేషు ా యాదగిరి నరేందర్ గాఅన్న జీచంద్రశేఖర్ నరేందర్ చింతకుంట శ్రీను చీ రాజు + శివ గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలి.గుడిసెలు లేని వనపర్తి జిల్లా లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.తూడి మేఘ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**




మొదటి విడతలో ఇంటి నిర్మాణం ప్రారంభించుకొని వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు ఒకేసారి బిల్లులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి ఆర్థిక స్టోమత లేక కట్టుకోలేని పేదలకు కాంట్రాక్టర్ ద్వారా ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు.ప్రతి పేదవానికి ఒక పక్కా ఇల్లు ఉండాలి అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని 100% విజయవంతం చేసేందుకు వనపర్తి జిల్లాలో గుడిసెల్లో నివసించే ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే కాకుండా.. ఆర్థిక స్థోమత లేక ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు ప్రభుత్వమే ముందుకు వచ్చి లబ్ధిదారునికి కాంట్రాక్టర్ ద్వారా ఇల్లు నిర్మించి ఇచ్చే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వివరించారు.ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులతో శు క్రవారం వనపర్తి ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆత్మగౌరవం కొరకు ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలి అనే సంకల్పంతో ఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని మొదటి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని దానితోపాటు గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అదేవిధంగా గోడలు ఉండి పైకప్పు రేకులు పెంకులతో ఉన్న వారికి పైకప్పు వేసుకునే విధంగా రెండో విడతలో నియోజకవర్గానికి మరో 2000 ఇళ్ళ చొప్పున మంజూరు చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంలో వనపర్తి నియోజకవర్గం లో మొదటి విడత మంజూరు చేసిన ఇళ్లలో ఆర్థిక స్థోమత లేక దాదాపు 300 మంది మంజూరు ఉత్తర్వులు పోంది ఇల్లు నిర్మించుకోలేదని అలాంటి వారికి లబ్ధిదారులు ఒప్పుకుంటే కాంట్రాక్టర్ ద్వారా నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకువచ్చిందన్నారు.

ఈ పథకంలో లబ్ధిదారులు కాంట్రాక్టర్ బ్యాంకరు ముగ్గురు పేరున ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి పని జరిగే విధంగా విడుతలవారీగా ముందుగా డబ్బులు లబ్ధిదారుని ఖాతాలో జమ చేసి అనంతరం కాంట్రాక్టర్ కు బదిలీ చేయడం జరుగుతుంది. 418 చదరపు కడుపులో 9 పిల్లర్లు రెండు అడుగుల బేస్మెంట్ వరకు వేసి, సిమెంట్ ఇటుకలతో ఒక హాల్, బెడ్ రూమ్, కిచెన్, లాటరిన్ బాత్రూమ్ తో కూడిన చక్కని ఇందిరమ్మ ఇంటిని కాంట్రాక్టర్ ద్వారా నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.లబ్ధిదారులు ఒప్పుకొని స్వచ్ఛందంగా కాంట్రాక్టర్ తో ఒప్పందం చేసుకుంటే మూడు నెలల్లోనే ఇల్లు పూర్తి చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు.పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తే కొందరు అప్పులు తీసుకువచ్చి అవసరం లేకున్నా ఎత్తయిన బేస్మెంట్లు నిర్మించుకొని ఇల్లు పూర్తి అయ్యేవరకు అప్పుల పాలవుతున్నారని దానివల్ల వారు పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. అవసరం బట్టి నాన్యమైన ఇళ్ళు కట్టుకోవాలి తప్ప అనవసర ఆర్భాటాలకు వెళ్లి అప్పుల పాలు కావద్దని లబ్ధిదారులను సూచించారు.మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లకు త్వరలో ఒకేసారి మొత్తం పేమెంట్ చేసే విధంగా ప్రభుత్వము ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేసిందని తెలియజేశారు.దేశంలో ఎల్ నీనో ప్రభావం వచ్చే జూలై వరకు ఉంటుందని అందువల్ల ప్రజలు ఉన్న నీటిని చాలా పొదుపుగా వాడుకోవాలని నల్లాలు ఓపెన్ చేసి వదిలేయడం సరికాదని నీటి విలువను గుర్తించాలని చెప్పారు.



## బునాదిపురం రైతులతో ఎమ్మెల్యే మాటామంతి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

పెబ్బేరు మండలం బునాదిపురం రైతులతో శుక్రవారం ఉదయం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముచ్చటించారు.ఇటీవల పిడుగుపాటుకు గురైన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు సుగూరు వెళ్తున్న ఎమ్మెల్యే సందర్భంగా బునాదిపురం గ్రామంలో రైతులతో మాట్లాడారు.జూరాల సాగునీరు విడుదలయిందని వారబంది ప్రకారం నీటి విడుదల జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు సూచించారు.పని లేని ప్రతిపక్షాల మాటలు నమ్మే ఇబ్బందులు పడకూడదని ఆయన సూచించారు.అందుకు ఎంతగానో సంతోషించిన అన్నదాతలు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే సన్మానించారు.కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, కొత్త సూగూర్ సర్పంచ్ పద్మమ్మ అర్జున్, కాంగ్రెస్ నాయకులు నరసింహనాయుడు, రంజిత్ కుమార్, యుగేందర్ రెడ్డి, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, షకీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్ స్క్రోలింగ్

**అమరావతి (ఉదయం న్యూస్)**

భారీ వర్షాల ప్రభావంపై ఉన్నతాధికారులు, కలెక్టర్లతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్ష పార్వతీపురం మన్యం, కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టంపై తక్షణ సర్వే.. ఎన్యూమరేషన్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశం నీరు నిలిచిన పొలాలను అధికారులు సందర్శించాలి.. పంటల రక్షణకు రైతులకు సాంకేతిక సలహాలు అందించాలి: మంత్రి అచ్చెన్నాయుడుదెబ్బతిన్న రోడ్లు, మౌలిక సదుపాయాల నష్టాన్ని అంచనా వేయాలి.. అత్యవసర రహదారులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి వర్షపు నీటిని వృథా కానివ్వొద్దు.. చెరువులు, జలాశయాల్లో సాధ్యమైనంత మేర నిల్వ చేయాలి: మంత్రి భవిష్యత్తు సాగు, తాగునీటి అవసరాలకు నీటిని వినియోగించేలా పక్కా ప్రణాళిక రూపొందించాలి: మంత్రి అచ్చెన్నాయుడు ప్రభావిత ప్రాంతాల్లో శాఖల సమన్వయంతో సహాయక, పునరుద్ధరణ చర్యలు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశం.

## భారీ వర్షాల ప్రభావంపై ఉన్నతాధికారులు, కలెక్టర్లతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్ష

**అమరావతి, ఉదయం న్యూస్**

పార్వతీపురం మన్యం, కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టంపై తక్షణ సర్వే ఎన్యూమరేషన్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశం.

నీరు నిలిచిన పొలాలను అధికారులు సందర్శించాలి పంటల రక్షణకు రైతులకు సాంకేతిక సలహాలు అందించాలి మంత్రి అచ్చెన్నాయుడు.

దెబ్బతిన్న రోడ్లు, మౌలిక సదుపాయాల నష్టాన్ని అంచనా వేయాలి అత్యవసర రహదారులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి

వర్షపు నీటిని వృథా కానివ్వొద్దు, చెరువులు, జలాశయాల్లో సాధ్యమైనంత మేర నిల్వ చేయాలి మంత్రి.

భవిష్యత్తు సాగు, తాగునీటి అవసరాలకు నీటిని వినియోగించేలా పక్కా ప్రణాళిక రూపొందించాలి మంత్రి అచ్చెన్నాయుడు.

ప్రభావిత ప్రాంతాల్లో శాఖల సమన్వయంతో సహాయక, పునరుద్ధరణ చర్యలు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.



## తెలంగాణ- సంస్కృతి పండుగలు- ప్రత్యేకతలు

**ఉదయం న్యూస్: శుక్రవారం**

25/09/26 తెలంగాణ పండుగల కు పుట్టినిల్లు.... తెలంగాణలో ఉగాది (కొత్త సంవత్సరం) నుండి మొదలు పెట్టుకోని దసరా, దీపావళి, సంక్రాంతి, బోనాల పండుగ, రాఖీ పౌర్ణమి తెలంగాణలో జరిగే జాతరలు మతాలకు అతీతంగా మొహరం, రంజాన్, బక్రీద్ క్రిస్మస్ లాంటి పండుగలకు తెలంగాణ పుట్టినిల్లు .... దసరా పండుగ అంటేగుర్తొచ్చేది తెలంగాణలో బతుకమ్మ రకరకాల పూలతో బతుకమ్మను అలంకరించి నవరాత్రులు బతుకమ్మను తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో ఆనందంగా , ఆడి –పాడి ఉత్సాహంగా జరుపుకునే పండుగ దసరా పండుగ... బతుకమ్మను పదో రోజు నీటిలో నిమజ్జనం చేసేవరకు ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారు. దసరా పండుగ అనగానే ప్రత్యేకంగా గుర్తొచ్చేది జమ్మి చెట్టును పూజ చేసి జమ్మి ఆకును బంగారంతో పోల్చి ఒకరికొకరు జమ్మి ఆకును ఇచ్చి–పుచ్చుకుంటూ బంగారం లాంటి జీవితాన్ని గడపాలని ఒకరికొకరు ఆశీర్వదించుకుంటూ ఉత్సాహంగా జరుపుకుంటారు. తెలంగాణలో జాతర విషయాలకు వస్తే కురుమూర్తి జాతర, మన్నెంకొండ జాతర, సమ్మక్క– సారక్క జాతర ఏడుపాయల జాతర, కొమరెల్లి జాతర ఎన్నో జాతరలు తెలంగాణలో జరుపుకుంటారు. గ్రామదేవతలు ఎల్లమ్మ, మైసమ్మ ,పోచమ్మ కట్ట మైసమ్మ పోలేరమ్మ, పెద్దమ్మ లాంటి గ్రామ పండుగలు ఘనంగా జరుపుకుంటారు. జి. అనిత తెలుగు ఉపాధ్యాయురాలు...

## వనపర్తి మండలం క్రిష్ణగిరి గ్రామంలో బిజెపి వనపర్తి మండలాధ్యక్షులు సందా వెంకటేష్ ఆధ్వర్యంలో పండిట్ శ్రీ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

25. 9. 2026 పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయులు జయంతిసందర్భంగా వనపర్తి మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో వనపర్తి మండల ఇన్చార్జి సురగౌని రంగస్వామి గౌడ్ వనపర్తి మండలంలోని క్రిష్ణగిరి గ్రామంలోఘనంగా జయంతి చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనసంఘ వ్యవస్థాపికుడు ఏకాత్మ మానవతవాద సిద్ధాంతకర్త దీన్ దాయళ్ ఉపాధ్యాయలు సెప్టెంబర్ 25 1916 ఫిబ్రవరి 11 1967లో జన సంఘ అధ్యక్షుడు పదవి చేపట్టాడు భారతీయ రాజకీయాల్లో సమాజ సేవలో ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప నాయకుడు పదవిలోనే కొనసాగుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ మరణంతరం పార్టీ బాధితులను భుజాన వేసుకొని విజయపతంలో నడిపించారు అలాగే ఆర్ఎస్ఎస్ వారపత్రిక పంచాజన్య లక్నో దినపత్రిక స్వదేశీయులకు సంపదకియులగా వ్యవవరించారు భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్ర సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మత మానవతా వాది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి గ్రామ బూతు అధ్యక్షులు నాగరాజు మరియు మండల ఉపాధ్యక్షులు యాదగిరి జిల్లా సీనియర్ నాయకులు బాలరాజ్ బిజెపి4 వార్డ్ నెంబరు సురేషు జమ్ములు = శశికుమార్్ా తిరుపతి = సురేషు ఎభారత్ా సురేషు ా యాదగిరి నరేందర్ గాఅన్న జీచంద్రశేఖర్ నరేందర్ చింతకుంట శ్రీను చీ రాజు + శివ గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాలు. త్వరగా ముగించుకోవాలి..

సీఐ ఎస్ వి ఎస్ మూర్తి
గోకవరం మండలంఉదయం న్యూస్



మండలం లో వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అక్కడక్కడ ఇంకా గణేష్ మండపాలు ఉండడంతో ఇంకా మిగిలి ఉన్న విగ్రహాలు శని ఆదివారాల్లో నిమజ్జన కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించుకుని చీకటి పడకుండా ఉదయం పూటే నిమజ్జనం కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు ముగించాలి అని ముఖ్యంగా ఈ వర్షాల వల్ల నదులు చెరువులు పూర్తిగా నిండి ఉండడంతో భక్తులు గమనించుకుని గణేష్ నిమజ్జనాలు చేయాలని అలాగే నిమజ్జనాలకు ఉపయోగించే వాహనాలు ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని కమిటీ వారికి సిఐ మూర్తి శుక్రవారం పోలీస్ స్టేషన్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కు విజ్ఞప్తి చేశారు..వినాయక నిమజ్జనాలు. త్వరగా ముగించుకోవాలి..

సీఐ ఎస్ వి ఎస్ మూర్తి ..

గోకవరం మండలంలో వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అక్కడక్కడ ఇంకా గణేష్ మండపాలు ఉండడంతో ఇంకా మిగిలి ఉన్న విగ్రహాలు శని ఆదివారాల్లో నిమజ్జన కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించుకుని చీకటి పడకుండా ఉదయం పూటే నిమజ్జనం కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు ముగించాలి అని ముఖ్యంగా ఈ వర్షాల వల్ల నదులు చెరువులు పూర్తిగా నిండి ఉండడంతో భక్తులు గమనించుకుని గణేష్ నిమజ్జనాలు చేయాలని అలాగే నిమజ్జనాలకు ఉపయోగించే వాహనాలు ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని కమిటీ వారికి సిఐ మూర్తి శుక్రవారం పోలీస్ స్టేషన్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కు విజ్ఞప్తి చేశారు..

# తుగ్గలి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి

**మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ,సిపిఎం, వైఎస్సార్సీపీ నాయకులు. మహాధర్నా ప్రభావంతో కిలోమీటర్ మేర నిలిచిపోయిన వాహనాలు.**

తుగ్గలి: ఉదయం న్యూస్:



కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తుగ్గలి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి,రైతులను ఆదుకోవాలని సిపిఐ,సిపిఎం, వైఎస్ఆర్సిపి నాయకులు వివిధ గ్రామాల రైతుల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు. మంత్రాలయం -- బెంగళూరు ప్రధాన రహదారిపై ర్యాలీతో వెళ్లి ఎంపీడీవో కార్యాలయ కూడలి వద్ద రోడ్డును దిగ్బంధం చేసి పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాభావం కారణంగా సాగు చేసిన పంటలు ఎండిపోతుండటంతో రైతులు పెట్టుబడులు సైతం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వేరుశనగ, కంది,సజ్జ తదితర పంటలు సాగు చేసిన రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.మండలంలోని అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రమవుతోందని,పశువులకు మేత, నీటి కొరత ఏర్పడుతోందని నాయకులు పేర్కొన్నారు.కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక దృష్టి సారించి రైతులు, వ్యవసాయ కూలీలు,పశుపోషకులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో కరువు పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు రైతులకు పంట నష్టపరిహారం అందించాలని,పంటల బీమా పరిహారం,ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని వారు డిమాండ్ చేశారు.పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్న రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని కోరారు.మహాధర్నా సందర్భంగా నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.రైతుల ఇబ్బందులను అధికారులు,ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మండలంలోని క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ మహాధర్నా ప్రభావంతో

రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్కు పైగా వాహనాలు నిలిచిపోయాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పోలీసులు జోక్యం చేసుకొని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నబి రసూల్, సుల్తాన్,వైఎస్సార్సీపీ నాయకులు జిట్టా నాగేష్,గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,శభాష్ పురం హనుమంతు,ఎర్ర నాగప్ప,రఘు, సిపిఎం నాయకులు,రైతు సంఘం నాయకులు,కార్యకర్తలు,రైతులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని డాక్టర్. మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్





భారత మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్. మన్మోహన్ సింగ్ గారి కాంస్య విగ్రహాన్ని నేడు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐటీ కారిడార్‌లో విప్రో సర్కిల్ వద్ద ఆవిష్కరించనున్న నేపథ్యంలో విగ్రహ ఏర్పాటు పనులను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు.

డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశ ఆర్థిక ప్రగతికి దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి అని అన్నారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలకమైన మార్పులకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

ప్రజలకు హక్కులు, అవకాశాలను విస్తరించే దిశగా ఆయన ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటి కీలక చట్టాలు, కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. దేశ నిర్మాణంలో డాక్టర్. మన్మోహన్ సింగ్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

మన్మోహన్ సింగ్ మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం నా అదృష్టం

డాక్టర్. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంట్ సభ్యుడిగా ఆయన మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం తన ప్రజా జీవితంలో ఎంతో గర్వకారణమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# పోరుమామిళ్లలో అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం

- ఘనంగా అంగన్వాడీ ఉత్సవం

బద్వేలు ఉదయం ప్రతినిధి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం రామాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ఘనంగా సన్మానించారు.చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ఎదుగుదలతో పాటు విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడం, చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించడం, విద్యకు పునాది వేయడం వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన సుబ్బరాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో బద్వేల్-మావీజ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, జిల్లా అధికార ప్రతినిధి నారోజు రమణ చారి, బద్వేల్ టౌన్ అధ్యక్షుడు దరిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, అంగన్‌వాడీ సమన్వయకర్త మనోహర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చెన్నయ్య, బ్రహ్మయ్య, తమ్మిశెట్టి రమణ, కార్యదర్శి మోహన్ రెడ్డి, జనసేన నాయకుడు రమణయ్య, నాగిరి, ఇమ్రాన్ షేక్, ఓబీసీ మోర్చా నాయకుడు శ్రీను, యువ నాయకుడు భరత్, మహిళా నాయకురాలు ధనలక్ష్మి, వెంకటేష్, రామాయణపు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.సూపర్ వైసర్ లు మాధవి, చంద్రకళ, హరిప్రియ, రత్నకుమారి తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది సేవలను గుర్తించి సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఈ కాలపు తెలుగు భాష!

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు
హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ జననీ,జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ,
మాత, మాతృభూమీ స్వర్గంతో సమానమన్నారు.

అందులో మాతృభాషను కూడా చేర్చాలి. జన్మతః నేర్చుకున్న భాష కూడా స్వర్గతుల్యమైనదే. ఆ భాషను మాతృభాష అన్నారు కాని పితృ భాష అనలేదు. ఎందుచేత? శిశువుకు తొలి గురువు తల్లియే. శైశవంలో మొట్టమొదటిగా మాటలు నేర్పేది ఆమెయే. అలా మాతచే నేర్పబడిన భాషయే మాతృభాష.

కాని నేటి తెలుగు ఎలా ఉందంటే-ఒకనాడు ఐదవ ఏట అక్షరాభ్యాసం చేయించి పెద్ద బాలశిక్ష నేర్పగా రామాయణాది మహాకావ్యాలనూ, మహాభారతం మొదలైన గొప్ప ఇతిహాసాలనూ, భాగవతం మొదలుకొని అష్టాదశ పురాణాలనూ చదవగలగడమే కాకుండా కంఠస్థం చేసినవారూ, కవులయినవారినీ మనం చూసాం.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు. మరి నేడు మూడవ ఏటనే పిల్లలను ఆంగ్లమాధ్యమ పాఠశాలలకు కాన్వెంట్లకు పంపుతున్నారు. మా పిల్లలు నర్సరీ,ఎల్ కే జీ, యూ కే జీ అని చెప్పుకుని సంబరపడిపోతున్నారు. ఇలా ఆంగ్లభాష పట్ల ఆకర్షితులై ఇళ్ళల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్, బా బా బ్లాక్ షీప్.. అని ఆంగ్లంలో రైమ్స్ నేర్పడంలో ఆసక్తి చూపిస్తున్నారు. కాని దాశరథీ శతకం, వేమన శతకం, భాస్కర శతకం వంటి శతకాలలోని పద్యాలు నేర్పడంలేదు. అందుచేత చిన్నప్పటినుండీ పిల్లలకు భక్తి అంటే ఏమిటో, నీతి అంటే ఏమిటో తెలియకుండా పోయింది. తెలుగు పద్యమే పరాయిదయి పోయింది.

# ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మైలేరి సురేఖ.. త్వరలో ప్రమాణ స్వీకారం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



సురేఖ ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం.. ఆళ్లగడ్డ జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య వెల్లడికూటమి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి చొరవతో త్వరలో చైర్మన్, డైరెక్టర్ల జీవోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు ,బీజేపీ పెద్దల ఆశీస్సులతో 14 నెలల క్రితమే సురేఖను చైర్మన్‌గా ప్రకటించారని వెల్లడి.ఆళ్ళగడ్డ : నిన్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ గారిని వ్యక్తిగతంగా కలవడం జరిగింది. ముఖ్యంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి సంబంధించిన విషయంపై ఎమ్మెల్యే గారితో చర్చించడం జరిగింది.మార్కెట్ యార్డ్ చైర్మన్ విషయంలో ఎమ్మెల్యే గారి నిర్ణయం వెనుక ఉన్న కారణాలను నేను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాను. దాంతో కొంత అపార్థం చేసుకున్నాను, అందువల్ల ఎమ్మెల్యే గారికి నాకు మధ్య కొంత గ్యాప్ వచ్చింది.ఎమ్మెల్యే గారితో మాట్లాడిన తర్వాత ఎమ్మెల్యేగారి ఆలోచన ఏమిటో నాకు పూర్తిగా అర్థమైంది. నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలను సమతుల్యం చేయడంతో పాటు, అన్ని వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో కొంత ఆలస్యం జరిగిందని ఎమ్మెల్యే గారు వివరించారు.ఆళ్ళగడ్డ.నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాలు, అన్ని సామాజిక సమూహాలను దృష్టిలో పెట్టుకుని సమన్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గారు ఆలోచించి నిర్ణయం తీసుకున్నారని ఇప్పుడు నాకు స్పష్టంగా అర్థమైంది.అందుకే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి నా నుంచి తెలిసి తెలియక వారి మనసు గాయపరిచి ఉంటే మనస్ఫూర్తిగా క్షమాపణ కోరాను.ఎమ్మెల్యే గారు కూడా నా మాటలను సానుకూలంగా తీసుకుని ఇకపై అందరం కలిసి పనిచేద్దామని చెప్పారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి త్వరలోనే ఒక తేదీ నిర్ణయిస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.అందుకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఇకపై ఇలాంటి అపార్థాలు, పొరపాట్లు జరగకుండా చూసుకుంటాను. వ్యక్తిగత అభిప్రాయాల కంటే ప్రజా ప్రయోజనాలకు, నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాను.

జనసేన పార్టీ తరఫున, జనసేన నాయకులు, కార్యకర్తల తరఫున ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారితో కలిసి పనిచేస్తామని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా రుద్రవరం మండలంలో బీసీ, ఓసీతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు వెళ్తాం. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది.ఈరోజు నేను ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం కూడా ఇదే.మార్కెట్ యార్డ్ చైర్మన్ విషయంలో నాకు ఉన్న అపార్థం తొలగిపోయిందని, ఎమ్మెల్యే గారితో మాట్లాడిన తర్వాత పూర్తి స్పష్టత వచ్చిందని

ప్రజలకు, మీడియా ద్వారా తెలియజేస్తున్నాను,ఇకపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి వెంట నడుస్తూ, ఆమెతో సమన్వయంతో పనిచేస్తూ, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తామని తెలియజేస్తున్నాను.మ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి మరోసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో జరిగిన అపార్థాలను పక్కనపెట్టి, ఇకపై అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం అని జనసేన నాయకులు, కార్యకర్తలకు కూడా విజ్ఞప్తి చేశారు.

# నేడు గొర్రెలు-మేకల బీమా పథకం అమలు, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల సమావేశం

# ఇద్దరు రాష్ట్ర మంత్రుల రాక

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కరీంనగర్ జిల్లా గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంఘం ఆధ్వర్యంలో, జిల్లాలో ఉన్న గొర్రెలు-మేకల పెంపకం దారులకు నేడు స్థానిక ఇందిరా భవన్ లో ప్రత్యేక సమావేశం జరగనుంది.

రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమాభి వృద్ధి, మత్స్య శాఖ మరియు క్రీడలు యువజన వ్యవహారాల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర రవాణా శాఖ మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరితా, తిరుపతయ్య రాష్ట్ర గొర్రెలు-మేకల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.సుబ్బారాయుడు హాజరు కానున్నారు.

సన్న జీవాల పెంపకంలో తరచుగా ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాల వలన నష్టాలు సంభవించడం సర్వసాధారణం. పెంపకం దారులు ఈ నష్టాలను తప్పించుకోవటానికి ఉన్న పరిష్కారం జీవాల బీమా.

అలాంటి ఉపయోగకరమైన బీమా పథకం ప్రస్తుతం జీవాల పెంపకం దారులకు అందుబాటులోకి వచ్చింది.

నేడు జరగబోయే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఈ గొర్రెలు-మేకల బీమా పథకాన్ని ప్రారంభిస్తారు.

3 వేల రూపాయల ప్రీమియం నుండి 8 వేల రూపాయల వరకు ప్రీమియం ఉండే గొర్రెల బీమా పథకంలోని పూర్తి వివరాలను నేడు కార్యక్రమంలో మంత్రి వివరిస్తారు.

నేటి ప్రత్యేక సమావేశంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు, ఆస్తుల పంపిణీ గురించి పలు విషయాలు చర్చించడం జరుగుతుందని, కరీంనగర్ జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖాధికారి డా. ఎన్. లింగారెడ్డి తెలియచేశారు.

జిల్లా గొర్రెలు మేకల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన బాసవేని మల్లయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని జిల్లా అధికారి డా. లింగారెడ్డి తెలిపారు.

# భారీ వర్షాలతో గిరిజన ప్రాంతాల్లో తీవ్ర నష్టం

## బాధితులకు సహాయం అందించాలి: సుజాత సల్మాన్

(అరకులోయ ఉదయం న్యూస్ ).



బంగాళాఖాతం అల్పపీడనం వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో అల్లూరి జిల్లా వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని సామాజిక కార్యకర్త, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు సుజాత సల్మాన్ తెలిపారు.

పలు ప్రభవిత గ్రామాల్లో పర్యటించిన ఆమె ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. భారీ వర్షాలకు పంటలు వరదల్లో కొట్టుకుపోయాయని, ఇళ్లు, రహదారులు దెబ్బతినడంతో గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు వెంటనే గ్రామాల్లో పర్యటించి పంటలు, ఇళ్లు, రహదారులకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని ఆమె డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి, నష్టపోయిన రైతులు, కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

ప్రభుత్వం గిరిజన ప్రాంతాల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి కరువు జిల్లాగా ప్రకటించి బాధిత ప్రతి కుటుంబానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సుజాత సల్మాన్ డిమాండ్ చేశారు.



# విద్యార్థులకు ఆలైండజోల్ మాత్రలు పంపిణీ

ఉదయం న్యూస్ చాగలమర్రి

చాగలమర్రి మండలం నగళ్లపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డీవార్మింగ్ డే సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ దావూద్ తెలిపారు. వైద్య సిబ్బంది భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్ స్వాతి లు పాఠశాలలోని విద్యార్థులకు నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఈ మాత్రల ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు.




# వరుసగా 5 రోజులు బ్యాంకులు బంద్

హైదరాబాద్, సెప్టెంబరు 23 ::

వారానికి 5 రోజుల బ్యాంకింగ్ విధానా న్ని అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో 'యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూని యన్స్' (యుఎఫ్‌బీయూ) సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. సెప్టెం బర్ 22న జరిగిన చర్చల్లో ఎలాంటి స్పష్టత రాకపోవడంతో సమ్మె నిర్ణయా నికే యూని యన్లు కట్టుబడి ఉన్నాయి. ఈ సమ్మెకు ముందు సెప్టెంబర్ 26న నాల్గవ శనివారం, సెప్టెంబర్ 27న ఆదివారం సాధారణ సెలవులు కావడంతో వరుసగా ఐదు రోజుల పాటు శాఖాపరమైన బ్యాంకింగ్ సేవలకు తీవ్ర అంతరాయం కలగనుంది. నగదు జమ, ఉపసంహరణ, చెక్కుల క్లియరెన్స్ వంటి ప్రత్యక్ష సేవల కోసం వినియోగదారులు సెప్టెంబర్ 26కు ముందే తమ పనులను పూర్తి చేసుకో వాలని ఎస్బీఐ, కెనరా బ్యాంకులు సూచించా యి. కాగా, సమ్మె సమయంలో యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎమ్ వంటి డిజిటల్ సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయి.



## రష్యా చమురుపై డిమోన్ కీలక సూచన

ముంబయి, సెప్టెంబరు 23 :

రష్యా ముడి చమురును కొనుగోలు చేస్తున్న దేశాలపై మరిన్ని సుంకాలు విధించే ముందు భారత్, ప్రపంచ చమురు మార్కెట్లపై పడే ప్రభావాలను అమెరికా పరిగణనలోకి తీసుకోవాలని జేపీమోర్గాన్ చేజ్ సీఈఓ జేమీ డిమోన్ సూచించారు. ముంబయిలో జరిగిన జేపీమోర్గాన్ ఇండియా ఇన్వెస్టర్ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రిఫైనరీలు రష్యా చమురును ఏ విధంగా వినియోగిస్తున్నాయో ముందుగా అర్థం చేసుకోవాలని డిమోన్ అన్నారు. అదనపు ఆంక్షలు, సుంకాలపై నిర్ణయం తీసుకునే ముందు భారత్‌తో చర్చలు జరపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రష్యా చమురు దిగుమతులను ఒక్కసారిగా తగ్గిస్తే, అదే రకమైన ముడి చమురును ఇతర వనరుల నుంచి వెంటనే సమకూర్చుకోవడం రిఫైనరీలకు సులభం కాకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలపై గరిష్ఠంగా 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి కల్పించే చట్టం ఇటీవల ఆమోదం పొందింది. భారత్, చైనా రష్యా చమురు కొనుగోలు చేస్తున్న ప్రధాన దేశాల్లో ఉన్నాయి. ఇలాంటి చర్యలు ప్రపంచ చమురు సరఫరా, ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా సుంకాల ముప్పు నేపథ్యంలో భారత రిఫైనరీలు ఇప్పటికే చమురు సరఫరాలను వైవిధ్యపరుస్తున్నాయి. ఆగస్టులో రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకున్న ముడి చమురు 16.5 శాతం తగ్గి రోజుకు సుమారు 21 లక్షల బ్యారెళ్లకు చేరింది. సెప్టెంబరులో ఇది మరింత తగ్గి సుమారు 19 లక్షల బ్యారెళ్లకు చేరొచ్చని ప్రాథమిక అంచనాలు ఉన్నాయి. అదే సమయంలో భారత్ ఇతర దేశాల నుంచి చమురు కొనుగోళ్లను పెంచుతోంది. భారత్ ఇప్పటికే అమెరికా ప్రతిపాదిత చర్యల వల్ల ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ప్రభావం పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ దేశాల నుంచి ముడి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తామని తెలిపింది.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్, సెప్టెంబరు 23 :

గత కొద్ది రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. ఉదయం 10 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,200గా నమోదైంది. మంగళవారంతో పోలిస్తే రూ.870 పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,41,350గా ఉండగా.. రూ.800 పెరిగింది.



తెలంగాణలోని హైదరాబాద్, నిజామా బాద్, ఖమ్మం, వరంగల్ నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.1,54,200, 22 క్యారెట్ల బంగారం రూ.1,41,350, 18 క్యారెట్ల బంగారం రూ.1,15,650గా ఉంది. ఆంధ్రప్ర దేశ్‌లో విజయవాడ, విశాఖప ట్నం, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరా ల్లోనూ ఇదే ధరలు కొనసాగు తున్నాయి. 24 క్యారెట్ల బంగారం రూ.1,54,200, 22 క్యారెట్ల బంగారం రూ.1,41,350, 18 క్యారెట్ల బంగారం రూ.1,15,650గా నమోదయ్యాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల్లో స్వల్ప తేడాలు కనిపించాయి. ముంబై, కోల్‌కతా, కేరళలో 24 క్యారెట్ల బంగారం రూ.1,54,200గా ఉండగా, ఢిల్లీలో రూ.1,54,350, అహ్మదాబాద్‌లో రూ.1,54,250గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.1,41,500గా, అహ్మదాబాద్‌లో రూ.1,41,400గా నమోదైంది.

## డేటా లేకుండా వాయిస్ ఎస్ఎంఎస్ ప్లాన్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23 :

డేటా సేవలతో సంబంధం లేకుండా కేవలం వాయిస్ కాలింగ్, ఎస్ఎంఎస్ కోసం ప్రత్యేక టారిఫ్ ప్లాన్లను అందుబాటులోకి తీసుకురావాలని టెలికాం నియంత్రణ మండలి (ట్రాయ్) టెలికాం సంస్థలను ఆదేశించింది. ప్రస్తుతం 30 రోజులు లేదా అంతకంటే తక్కువ కాలపరిమితితో డేటా, అపరిమిత కాలింగ్, ఎస్ఎంఎస్‌తో కూడిన ప్యాక్‌లు అందుబాటులో ఉన్నాయి. ఇదే విధంగా డేటా అవసరం లేని వినియోగదారుల కోసం ప్రత్యేకంగా వాయిస్, ఎస్ఎంఎస్ ప్లాన్లను కూడా అందించాలని ట్రాయ్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో డేటా వినియోగం తక్కువగా ఉండే ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డేటా అవసరం లేని వినియోగదారులకు తక్కువ ఖర్చుతో మొబైల్ సేవలు పొందే అవకాశం లభించనుంది.




## ఈపీఎఫ్ సభ్యుడు చనిపోతే కుటుంబానికి మూడు ప్రయోజనాలు




హైదరాబాద్, సెప్టెంబరు 23 :

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోని సభ్యుడు మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేలా మూడు ప్రధాన ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. పీఎఫ్ ఖాతాలోని మొత్తం, కుటుంబ పెన్షన్‌తో పాటు సర్వీసులో ఉండగా మరణిస్తే ఈడీఎల్ఐ బీమా ప్రయోజనం కూడా పొందే అవకాశం ఉంటుంది. పీఎఫ్ మొత్తం.. కుటుంబ పెన్షన్: మరణించిన సభ్యుడి పీఎఫ్ ఖాతాలోని మొత్తం, వడ్డీతో సహా నామినీ లేదా అర్హులైన కుటుంబ సభ్యులకు చెల్లిస్తారు. అలాగే అర్హత ఉన్న జీవిత భాగస్వామి, పిల్లలకు ఉద్యోగి సర్వీసు నిబంధనల ప్రకారం కుటుంబ పెన్షన్ లభిస్తుంది. పీఎఫ్ కోసం ఫారం-20, పెన్షన్ కోసం ఫారం-10డీ ఉపయోగిస్తారు. రూ.7 లక్షల వరకు బీమా: ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తే ఉద్యోగుల డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకం కింద గరిష్ఠంగా రూ.7 లక్షల వరకు బీమా ప్రయోజనం లభిస్తుంది. ఇందుకోసం ఉద్యోగి ప్రత్యేకంగా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఈడీఎల్ఐ క్లెయిమ్ కోసం ఫారం-5ఐఎఫ్ సమర్పించాలి.





## రూ.5 లక్షల్లోపు బడ్జెట్ కార్లు

హైదరాబాద్, సెప్టెంబరు 23 :

కారు కొనాలని చూస్తున్నారా? బడ్జెట్ రూ.5 లక్షల్లోపే ఉండాలనుకుంటున్నారా? మంచి మైలేజీతో పాటు అవసరమైన భద్రతా ఫీచర్లు ఉన్న కార్ల కోసం చూస్తున్న వారికి మారుతీ ఆల్టో కే10, ఎస్-ప్రెస్సో, రెనో క్విడ్, టాటా టియాగో వంటి మోడళ్లు అందుబాటులో ఉన్నాయి. మారుతీ ఆల్టో కే10: ఆల్టో కే10 ఎక్స్-షోరూమ్ ధర రూ.3.69 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో 998 సీసీ పెట్రోల్ ఇంజిన్, 5-స్పీడ్ మాన్యువల్, ఏఎంటీ గేర్‌బాక్స్ ఎంపికలు ఉన్నాయి. ఆరు ఎయిర్‌బ్యాగులు, ఏబీఎస్, ఈబీడీ, వెనుక పార్కింగ్ సెన్సర్లు వంటి భద్రతా ఫీచర్లు లభిస్తాయి. మాన్యువల్ వెర్షన్ 24.39 కి.మీ, ఏఎంటీ వెర్షన్ 24.9 కి.మీ వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. మారుతీ ఎస్-ప్రెస్సో: ఎస్-ప్రెస్సో ప్రారంభ ధర రూ.3.49 లక్షలు. 998 సీసీ పెట్రోల్ ఇంజిన్‌తో వచ్చే ఈ కారులో మాన్యువల్, ఏఎంటీ గేర్‌బాక్స్ ఎంపికలు ఉన్నాయి. రెండు ఎయిర్‌బ్యాగులు, ఏబీఎస్, ఈఎస్‌పీ, హిల్-హోల్డ్ అసిస్ట్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఏఎంటీ వెర్షన్ 25.30 కి.మీ వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ పేర్కొంది. రెనో క్విడ్, టాటా టియాగో: రెనో క్విడ్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ.4.29 లక్షలు. 999 సీసీ పెట్రోల్ ఇంజిన్, రెండు ఎయిర్‌బ్యాగులు, ఈఎస్‌సీ, టైర్ ప్రెజర్ మానిటరింగ్ వ్యవస్థ, వెనుక కెమెరా వంటి ఫీచర్లు ఉన్నాయి.

## సబ్బులు, షాంపూలపై వెజ్.. నాన్‌వెజ్ గుర్తులు

హైదరాబాద్, సెప్టెంబరు 23 :

సబ్బులు, షాంపూలు, టూత్‌పేస్టులు, ఇతర సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులపై వెజ్, నాన్‌వెజ్ గుర్తులను తప్పనిసరి చేసేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనల్లో సవరణ చేసింది. ప్యాకేజింగ్‌పై ఆకుపచ్చ, ఎరుపు లేదా గోధుమ రంగు గుర్తుల ద్వారా ఉత్పత్తి ఏ మూలానికి చెందినదో వినియోగదారులు తెలుసుకునేలా నిబంధనలు తీసుకొచ్చింది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ సెప్టెంబరు 21న 'లీగల్ మెట్రాలజీ (ప్యాకేజ్డ్ కమోడిటీస్) నాలుగో సవరణ నిబంధనలు-2026'ను నోటిఫై చేసింది. ఇలా గుర్తించాలి వెజిటేరియన్ మూలం ఉన్న ఉత్పత్తులపై ఆకుపచ్చ గుర్తు, నాన్‌వెజిటేరియన్ మూలం ఉన్న ఉత్పత్తులపై ఎరుపు లేదా గోధుమ రంగు గుర్తు ఉండేలా నిబంధనలు పేర్కొంటున్నాయి. ఈ గుర్తు ప్యాకేజీలోని ప్రధాన ప్రదర్శన భాగంలో స్పష్టంగా కనిపించేలా ఉండాలి. ఏ ఉత్పత్తులకు వర్తింపు? ఈ నిబంధనలు సబ్బులు, షాంపూలు, టూత్‌పేస్టులు, సౌందర్య సాధనాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు వంటి ప్యాక్ చేసిన వస్తువులకు వర్తించనున్నాయి.





# నానిపై భార్య అంజనా భావోద్వేగ వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 24 :**

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటించిన 'ది ప్యారడైజ్' చిత్రం భారీ అంచనాల మధ్య విడుదలైన వేళ, ఆయన భార్య అంజనా సామాజిక మాధ్యమాలో పంచుకున్న భావోద్వేగ సందేశం అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. నాని సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ.. 2009లో ఆయన ప్రారంభ రోజుల్లో ఒక సినిమా చూసేందుకు వెళ్లగా, విడుదల రోజే ఉదయం ప్రదర్శన కూడా పడలేదని, పరిశ్రమలోకి కొత్తగా వచ్చిన ఒక నటుడి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం ఎంత కష్టమో అప్పుడే తనకు అర్థమైందని ఆమె పేర్కొన్నారు. అయితే సరిగ్గా 17 ఏళ్ల తర్వాత నాని సినిమా అనగానే ప్రేక్షకులు థియేటర్లకు తరలిరావడానికి కారణం ఆయనపై ఉన్న నమ్మకమేనని, ఈ స్థాయి వెనుక ఎన్నో ఏళ్ల కష్టం, పట్టుదల ఉన్నాయని అంజనా తెలిపారు. ప్రతి సినిమాను తన బిడ్డలా భావించే నాని సినీ ప్రయాణానికి తాను ప్రత్యక్ష సాక్షినని, కుటుంబంగా ఎప్పుడూ ఆయనకు అండగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు 'ది ప్యారడైజ్' చిత్రబృందానికి మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నానిలోని ఉత్సాహం, నటనలో నిజాయితీ, కొత్తగా ఏదైనా చేయాలనే తపన తనను ఎప్పుడూ ఆకట్టుకుంటాయని ఆయన కొనియాడారు. 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త మైలురాళ్లను అందుకోవాలని ఆకాంక్షిస్తూ మొత్తం చిత్రబృందానికి తన ఆశీస్సులు అందించారు.



# 'జార్జ్ క్రిష్'లో మానస వారణాసి


**హైదరాబాద్, సెప్టెంబరు 24 :**

హీరో శర్వానంద్, దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'జార్జ్ క్రిష్'. ఈ సినిమాలో కథానాయికగా మానస వారణాసిని ఎంపిక చేసినట్లు చిత్రబృందం ప్రకటించింది. శర్వానంద్‌కు జోడీగా ఆమె కనిపించనున్నారు. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఇటీవల గుర్తింపు తెచ్చుకున్న మానస.. తన నటనతో ప్రశంసలు అందుకున్నారు. 'జార్జ్ క్రిష్'లో ఆమె పాత్రకు ప్రాధాన్యం ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. శర్వానంద్, శ్రీను వైట్ల తొలిసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ సినిమాపై మొదటి నుంచే ఆసక్తి నెలకొంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర సమర్పణలో రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. శర్వానంద్‌కు సంక్రాంతి సెంటిమెంట్ ఉండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇటీవలే పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభమైంది.

# రామ్ చరణ్ - సుకుమార్ చిత్రం పూజా కార్యక్రమాలకు ముహూర్తం

**హైదరాబాద్, సెప్టెంబరు 24 :**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న ః=జ17ః చిత్రంపై టాలీవుడ్‌లో సరికొత్త ఊహాగానాలు, అంచనాలు నెలకొన్నాయి. 'రంగస్థలం' వంటి సంచలన విజయం తర్వాత వీరిద్దరి కలయికలో తెరకెక్కుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమాలను విజయాదశమి (దసరా) పండగ సందర్భంగా అక్టోబర్ 20న వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ వేడుక అనంతరం నవంబర్ నుంచి నిరంతర చిత్రీకరణ (రెగ్యులర్ షూటింగ్) ప్రారంభించాలని సుకుమార్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా రు. ఈ ప్రాజెక్ట్ కోసం రామ్ చరణ్ ప్రత్యేకంగా మేకోవర్ అవుతున్నారు. 'పెద్ది' చిత్రం తర్వాత సుకుమార్ పాత్రకు అనుగుణంగా ఆయన బరువు తగ్గి మరింత సన్నగా మారుతున్నారు. ఇటీవ ల బేగంపేట విమానాశ్రయంలో ఆయన సరికొత్త రూపంలో కనిపించడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు.



# 'ది ప్యారడైజ్' ఘనంగా విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 24 :**

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా, ప్రతిభావంతుడైన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'ది ప్యారడైజ్' సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదలైంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'దసరా' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ నయా చిత్రంపై మొదటి నుంచే సినీ వర్గాల్లోనూ, ప్రేక్షకుల్లోనూ తీవ్ర స్థాయి అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం విడుదలకు ముందే ముందస్తు టికెట్ విక్రయాల్లో సరికొత్త రికార్డులను సృష్టించింది. బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ వంటి అంతర్జాల వేదికల ద్వారా 15 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనా ముందస్తు ప్రదర్శనలకు అనూహ్య స్పందన లభించడంతో థియేటర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ చిత్రంలో నాని 'జడల్' అనే అత్యంత శక్తివంతమైన, విభిన్నమైన పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. కథానాయికగా కయాదు లోహర్ నటించగా, సీనియర్ నటుడు మోహన్ బాబు, రాఘవ్ జుయల్, తనికెళ్ల భరణి, సోనాలి కులకర్ణి కీలక పాత్రలు పోషించారు. స్వరకర్త అనిరుధ్ రవిచందర్ అందించిన నేపథ్య సంగీతం, శ్రీకాంత్ ఓదెల మార్క్ భావోద్వేగాలు, భారీ యాక్షన్ సన్నివేశాలు ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ చిత్రం తొలిరోజే భారీ వసూళ్లను సాధించే దిశగా దూసుకుపోతోంది.




# గుండెనిండా గుడిగంటలు అమూల్య గౌడ సందడి

**హైదరాబాద్, సెప్టెంబరు 24 :**

తెలుగు బుల్లితెరపై ప్రసారమయ్యే ధారావాహికలు, వాటిలోని నటీనటులు వెండితెర తారల స్థాయిలో విశేష ఆదరణ సొంతం చేసుకుంటున్నారు. ప్రస్తుతం 'స్టార్ మా' వేదికగా ప్రసారమవుతున్న ప్రముఖ ధారావాహిక 'గుండెనిండా గుడిగంటలు'లో 'మీనా' అనే పాత్రలో నటిస్తూ కన్నడ నటి అమూల్య గౌడ తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. కుటుంబ విలువలకు ప్రాధాన్యతనిచ్చే అమాయకపు అమ్మాయిగా భావోద్వేగ సన్నివేశాల్లో సహజ నటనను కనబరుస్తూ ఆమె మంచి ప్రజాదరణ పొందారు. గతంలో కన్నడ సీరియల్ 'శ్రీగౌరి' ద్వారా నటనా ప్రయాణాన్ని ప్రారంభించి, అక్కడ 'బిగ్ బాస్' రియాలిటీ కార్యక్రమంలోనూ పాల్గొని అమూల్య మంచి పేరు సంపాదించుకున్నారు. ధారావాహికలో సాంప్రదాయ చీరకట్టులో కనిపించే ఈ నటి, సామాజిక మాధ్యమాలో మాత్రం ఆధునిక దుస్తులతో కూడిన విభిన్న రూపాలతో (స్టైలిష్ లుక్స్) నెటిజన్లను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఈమెకు అంతర్జాలంలో 5 లక్షలకు పైగా అనుచరులు (ఫాలోవర్లు) ఉండగా, ఆమె పంచుకునే చిత్రాలు సామాజిక మాధ్యమాలో విశేషంగా వైరల్ అవుతున్నాయి.





# వివాహం మాతృత్వంపై శ్రుతిహాసన్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 24 :**

సినీ పరిశ్రమలో నటిగా, గాయనిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు కమల్ హాసన్ కుమార్తె శ్రుతిహాసన్ వివాహం, మాతృత్వంపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అంతర్జాలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దక్షిణాది చలనచిత్ర పరిశ్రమతో పాటు ఉత్తరాది సినిమాల్లోనూ నటిస్తూ పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ నటి, ఇటీవల బాలీవుడ్ నటి సోహా అలీఖాన్ నిర్వహించిన ఒక ప్రత్యేక సంభాషణ కార్యక్రమంలో పాల్గొని తన వ్యక్తిగత ఆలోచనలను పంచుకున్నారు. సదరు కార్యక్రమంలో మాతృత్వం గురించి ప్రస్తావిస్తూ.. తల్లి కావడానికి తప్పనిసరిగా వివాహం చేసుకోవాల్సిన అవసరం ఉందా అనే ప్రశ్నకు శ్రుతిహాసన్ స్పందించారు. ప్రస్తుతం సమాజంలో తల్లిగా మారేందుకు శాస్త్రీయంగా అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయని, పిల్లలను దత్తత తీసుకోవడానికి కూడా తాను పూర్తి సుముఖంగా ఉన్నానని వెల్లడించారు. అలాగే తన జీవన విధానంలో భాగంగా సహజ సిద్ధమైన మార్గంలోనూ మాతృత్వాన్ని పొందాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.